నేడు విద్యార్థులకు అక్షరాభ్యాసం


మాట్లాడుతున్న మధుసూదన్

నవతెలంగాణ-బాల్కొండ(ముప్కాల్)

వసంత పంచమి పురస్కరించుకొని బాల్కొండ మండల కేంద్రంలోని శాంభవి పాఠశాలలో నేడు(బుధవారం) అక్షరాభ్యాసం నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ మధుసూదన్ తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. వసంత పంచమి పురస్కరించుకొని స్కూల్‌లో నేడు జాయిన్ అయ్యే వారికి ఉచితంగా అడ్మిషన్ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఎల్‌కేజీ, యూకేజీ, నర్సరీ విద్యార్థులకు అక్షర అభ్యసం చేపట్టనున్నట్టు తెలిపారు.

అటెండర్ కాదు.. వీఆర్‌వో


గణతంత్ర వేడుకలకు ఆహ్వాన పత్రం అందజేస్తున్న వీఆర్‌వో

నవతెలంగాణ-వర్ని

రాష్ట్ర ప్రభుత్వం వీఆర్‌వో వ్యవస్థను రద్దు చేసిన తర్వాత వారికి వివిధ శాఖల్లో బాధ్యతలు అప్పగించింది. ఆ సమయంలో వీఆర్‌వోల హోదా, విద్యార్హతకు అనుగుణంగా కేటాయింపులు చేయలేదని ఆరోపణలు వ్యక్తమైయ్యాయి. తాజాగా చందూర్ కేంద్రంలో గణతంత్ర దినోత్సవం ఏర్పాట్లల్లో భాగంగా ఆహ్వాన పత్రికలు ఓ వీఆర్‌వో అందజేస్తూ సంతకాలు తీసుకుంటుండంటపై పలువురు ప్రజాప్రతినిధులు నివ్వెరపోయారు. అటెండర్ చేయాల్సిన పనిని వీఆర్‌వోలకు అప్పగించినట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.



కంటి పరీక్షలు చేయించుకునేందుకు వరుసలో కూర్చున్న పలువురు

38,492 మందికి.. కంటివెలుగు

- కొనసాగుతున్న శిబిరాలు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

తేదీ	టెస్టులు
24	9,678
23	10,014
20	11,546
19	7,854

ఈనెల 19వ తేదీన ప్రారంభించిన కంటివెలుగు శిబిరాలు నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా కొనసాగున్నాయి. జిల్లాలోని మొత్తం 530 గ్రామాలు, నిజామాబాద్, బోధన్, ఆర్మూర్, బీంగల్ మున్సిపాలిటీలలో 146 వార్డుల జనాభా ప్రాతిపదికన 70 టీమ్‌లతో జనాభా ప్రతిపాదికన వైద్య శిబిరాలు చేపడుతున్నారు. నాలుగు రోజుల్లో మొత్తం 38,492 మందికి కంటివైద్య పరీక్షలు నిర్వహించినట్టు వైద్యులు తెలిపారు.

కంటివెలుగు శిబిరాలకు స్పందన వస్తుంది. 18 సంవత్సరాలు నిండిన వారితో పాటు వృద్ధులు వచ్చి కంటి వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు. ఒక్కో సెంటర్‌లో ఒక్క రోజు కనీసం 120 నుంచి 130 మందికి టెస్టులు చేయాలని టార్గెట్ విధించారు. ఆధార్ కార్డు తీసుకొని శిబిరానికి వెళ్లగానే పూర్తి వివరాలను నమోదు చేసుకొని మ్యానువల్‌గా దూరంగా, దగ్గరగా ఉన్న గుర్తులను చూపిస్తూ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇతరాత్ర బీపీ, షుగర్ వంటి వ్యాధులు ఉన్నాయో నమోదు చేస్తున్నారు. అనంతరం దూరం చూపు, దగ్గర చూపు అని నిర్ధారణ చేసే ప్రత్యేకమైన (అటో రిఫ్రాక్టర్) పరికరంతో ఆప్తమాలజిస్ట్ కంటి పరీక్ష నిర్వహిస్తున్నారు. అనంతరం కంటి చూపులు ఉన్న దూరం దగ్గర చూపు వారికి కళ్ళజోడును అందజేస్తున్నారు. ఒకవేళ దూరం చూపు వచ్చిన వారికి, ఒక కన్ను దగ్గర మరో కన్ను దూరం చూపు ఉన్న వారి ఇంటి అడ్రస్ తీసుకొని కంటి అద్దాలు నేరుగా ఇంటికి పంపించనున్నట్టు సిబ్బంది తెలుపుతున్నారు.

బంతి పడేదెక్కడో..

నవతెలంగాణ-బోధన్

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పాఠశాలల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులు క్రీడా పోటీలను నిర్వహించారు. దాంతో విద్యార్థులు వాలీబాల్ , కబడ్డీ, ఖోఖో పోటీలలో తలపడుతూ హుషారుగా క్రీడా పోటీలలో పాల్గొన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని రాకస్ పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన వాలీబాల్ పోటీలో ఓ విద్యార్థి ఆటలో భాగంగా బాల్‌ను అవతలి వారి వైపు వేయడానికి తన లక్ష్యం కోసం గురి తప్పకుండా బాల్‌ను చూస్తున్న దృశ్యాన్ని నవతెలంగాణ క్లిక్ మనిపించింది.


వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు

డిపాజిట్ పేర బాదుడు

- ఏసీడీ చార్జీలపై జనం గగ్గోలు
- రెండేండ్లుగా విద్యుత్ డెవలప్‌మెంట్ కింద అదనపు వసూళ్లు
- తాజాగా ఏసీడీ పేరుతో జేబులు చిల్లు

నవతెలంగాణ-లింగంపేట్


లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన సుప్పాల సాయిలుకు జనవరి నెలలో 418 రూపాయలు కరెంట్ బిల్లు రావడంతో కట్టేందుకు వెళ్లాడు. బిల్లు చూసిన సిబ్బంది.. మొత్తం 1298 రూపాయలు చెల్లించాలని చెప్పడంతో ఒక్కసారిగా ఖంగుతిన్నాడు. నాకు బిల్లు రూ.418 మాత్రమే వచ్చింది కదా అని ఆరా తీస్తే.. ఏసీడీ చార్జీ కింద రూ.880 బిల్లు అదనంగా వచ్చినట్టు తెలపడంతో డబ్బులు కట్టలేక వెనుదిరిగాడు.

ఈ పరిస్థితి ఒక్క సాయిలుదే కాదు.. జిల్లా వ్యాప్తంగా ఏసీడీ చార్జీలు వేసి బిల్లులు రావడంతో వినియోగదారులు మండిపడు తున్నారు. గత రెండేండ్లుగా విద్యుత్ డెవలప్‌మెంట్ చార్జీల పేరిట అదనంగా బిల్లులు వసూళు చేశారని, తాజాగా ఏసీడీ(అడిషనల్ కన్సంప్షన్ డిపాజిట్) పేరిట కరెంట్ బిల్లులు బాదుతున్నారి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏడాదిలో వినియోగించిన యూనిట్‌లను బేస్ చేసుకొని డిపాజిట్ చెల్లించిన దానికి అదనంగా కరెంట్ వినియోగించిన వారి నుంచే మళ్లీ డిపాజిట్ రూపంలో వసూళు చేస్తున్నామని, మీటర్ తిగిరి ఇచ్చే సమయంలో డబ్బులు వెనక్కు ఇస్తామని విద్యుత్ అధికారులు చెబుతున్నారు. కాగా మీటర్‌లను తిరిగి ఇచ్చే పరిస్థితి ఉండదని, ఏడాదికో పేరుతో అదనంగా డబ్బులు దండుకుంటున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు.

లింగం పేట్ మండలం వ్యాప్తంగా 9717 గృహ విద్యుత్ మీటర్ కనెక్షన్‌లు ఉన్నాయి. అయితే ఈసారి జనవరి నెలలో వచ్చిన కరెంట్ బిల్లులో.. అదనంగా ఏసీడీ చార్జీలు వేశారు. ఈ నెల చెల్లించని వారికి వచ్చే నెల బిల్లు మొత్తంలో కలిపి రానుంది. వినియోగదారుడు కరెంట్ మీటర్ తీసుకున్న సమయంలో ఒక కిలోవాట్ లోడ్(1 కే)కు రూ.200 సెక్యూరిటీ డిపాజిట్‌గా తీసుకుంటారు. అయితే ఏడాది కాలంలో వాడుకున్న యూనిట్‌ల సరాసరి నెలకు లెక్కించి 2 నెలల డిపాజిట్‌ను ఏసీడీ(అడిషనల్ కన్సంప్షన్ డిపాజిట్)గా జనవరి నెల బిల్లులో చూపించామని, ఫిబ్రవరి నెలలో బిల్లుతో పాటు చెల్లించాల్సి ఉంటుందని విద్యుత్ అధికారులు పేర్కొం టున్నారు. డిపాజిట్ డబ్బులపై రిజర్వ్ బ్యాంక్ నిర్ణయించిన వడ్డీ రేట్‌ల ప్రకారం వడ్డీని లెక్కగట్టి వినియోగదారుల బిల్లులో జమ చేస్తామని, సర్వీస్‌ను రద్దు చేసుకున్న సమయంలో డిపాజిట్ డబ్బులు తిరిగి చెల్లించ నున్నట్టు తెలుపుతున్నారు. ఏసీడీని కిరాయిదారులు చెల్లించాల్సిన అవసరం లేదని, ఇంటి యజమానే చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేస్తున్నారు.

ఏడాదికో పేరుతో వసూళ్ల పట్ల జనాగ్రహం

ఏడాదికో పేరుతో విద్యుత్ అధికారులు అధిక బిల్లులు వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి.



గతంలో విద్యుత్ డెవలప్‌మెంట్ చార్జీల కింద వేలాది రూపాయల బిల్లులు వేశారని, తాజాగా ఏసీడీ పేరుతో మరింత భారం మోపుతు న్నారని సామాన్యులు మండిప డుతున్నారు. గత సంవత్సరం విద్యుత్ అధికారులు రెండుసార్లు అదనపు అభివృద్ధి పేరిట వినియోదారులపై చార్జీల భారం మోపారు. గృహ వినిదారులకు యూనిట్‌కు 50 పైసలు వాణిజ్య కనెక్షన్‌కు రూపాయి చొప్పున పెంచడంతో 300 రూపాయల నుండి 500 వరకు బిల్లుల అధికంగా వస్తున్నాయి. వీటితోపాటు ప్రతినెల కస్టమర్ చార్జీలు విధిస్తూనే ఉన్నారు. అనుమతి పొందిన లోడు కంటే ఎక్కువగా వాడుతున్నారని 2000 నుండి 5000 వరకు వసూలు చేశారు. ఇలా ఏదో రకం పేరుతో విద్యుత్ భారం మోపుతు న్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చార్జీలు పెంచడంతో పాటు విద్యుత్ డెవలప్‌మెంట్, ఏసీడీ పేరుతో వినియోగదారులకు కరెంట్‌షాక్ ఇస్తున్నారని, రాష్ట్ర పభుత్వం స్పందించి ఏసీడీ చార్జీలు రద్దు చేయిం చాలని వినయోగ దారులు డిమాండ్ చేస్తున్నారు.

పైసల్ కట్ట.. ఏం చేస్తారో చేసుకోండి



సుప్పాల సాయిలు. లింగంపేట్

నాకు బిల్లు 418 వచ్చింది. ఏసీడీ అంట.. 880 రూపాయలు వచ్చింది. పైసలు ఎక్కడి నుంచి తీసుకురావాలి. నాకు వచ్చిన 418 రూపాయల బిల్లే కట్టుత. 880 కట్ట. ఏవో పేర్లు చెప్పి గిట్లనే బిల్లులు ఎక్కువ వేస్తున్నరు. నా దగ్గర పైసల్ లేవు. నేను కట్టనే కట్ట.. ఏం చేస్తారో చేసుకోండి.

బతకడమే కష్టం ఉంది



లక్ష్మి. లింగంపేట్

ప్రసు_తం బతకడమే కష్టంగా ఉంది. అదనంగా బిల్లులు ఏడికేంచి కట్టాలి. ప్రతినెల వంద రూపాయల లోపే వచ్చేది. ఇప్పుడు కూడా 88 రూపాయల బిల్లు వచ్చింది. దానికి అదనంగా ఏసిడి 192 రూపాయలు యాడికించి తీసుకురావాలి.

అవగాహన కల్పిస్తాం

రమేష్ బాబు. ఎస్‌ఈ. కామారెడ్డి

ఏసీడీ బిల్లు.. డిపాజిట్ రూపంలో వినియోగదారుని పేరుపై నిల్వ ఉంటుంది. సర్వీస్ తొలగించుకునే క్రమంలో తిరిగి చెల్లిస్తాం. డిపాజిట్‌పై వడ్డీ కూడా వస్తుంది. కరెంట్ వినియోగిస్తున్న లోడు సామర్థ్యంగా విధిస్తున్నాము. గ్రామాల్లో విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పిస్తాం.

విద్యుత్ అధికారుల నిర్బంధం



నవతెలంగాణ-తాడ్వాయి

ఏసీడీ పేరుతో అధిక కరెంట్ బిల్లులు వేస్తూ ప్రజలపై భారాలు మోపుతున్నారని ఆరోపిస్తూ విద్యుత్ అధికారులను గ్రామస్తులు బంధించారు. కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలోని బ్రాహ్మణపల్లి మంగళవారం విద్యుత్ అధికారులను పంచాయతీ కార్యాలయంలో బంధించారు. ఇష్టారీతిగా బిల్లులు వేస్తే ఎలా కట్టాలని ప్రశ్నించారు. ఏసీడీ బిల్లులపై ఉన్నతాధికారులు వచ్చి వివరణ ఇచ్చే వరకూ వదిలిపెట్టబోమని స్పష్టంచేశారు. అనంతరం ఫోన్‌లో సముదాయించడంతో అధికారులను వదలిపెట్టారు. ఏసీడీ బిల్లులు కట్టబోమని, కట్టాలని ఒత్తిడి తీసుకురావొద్దని గ్రామస్తులు హెచ్చరించారు.

పేదలపై భారం



వెంకట్ గౌడ్. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

రాష్ట్ర ప్రభుత్వం ఏసీడీ బిల్లుల పేరిట పేద ప్రజలపై భారం మోపుతుంది. ఏసీడీ చార్జీలను వెంటనే వెనక్కు తీసుకోవాలి. ఇప్పటికే నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటడంతో సామాన్యులు ఇబ్బందులు పడుతున్న వేళ వారికి స్వాంతన చేకూర్చాలింది పోయి.. మరింత భారాలు మోపడం సరికాదు. విద్యుత్ ఏసీడీ చార్జీలు వెనక్కు తీసుకోకుంటే పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతాం. అటు కేంద్రం ఇటు రాష్ట్రం పేద ప్రజలను నడ్డి విరుస్తున్నాయి. కార్పొరేట్ చేతుల్లో కీలుబొమ్మలుగా మారుతున్నాయి.

కామారెడ్డిని పొగాకు రహిత జిల్లాగా మార్చాలి

- అడిషనల్ కలెక్టర వెంకటేశ్ ధోత్రే


వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అధికారులు, పోలీసులు

నవతెలంగాణ-కామారెడ్డిటౌన్

కామారెడ్డి జిల్లాను పొగాకు రహిత జిల్లాగా మార్చాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం పొగాకు నియంత్రణ జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం, సామర్థ్యం పెంపు పొగాకు రహిత కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పొగాకు తాగకుండా ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా అవగాహన కల్పించాలని సూచించారు. అడిషనల్ ఎస్పీ అన్యోన్య మాట్లాడారు. పొగాకు సేవించడం వల్ల కలిగే అనర్థాలను తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజలు గుమ్మిగుడే ప్రాంతాలు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, సినిమాలలో పొగ తాగితే వారిపై టోల్ ఫ్రీ నెంబర్ 1800112356 కు ఫోన్ చేయాలని సూచించారు. జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం, సామర్థ్యం పెంపు పొగాకు రహిత కార్యక్రమం పై వర్క్ షాప్ ద్వారా డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ రమిత అవగాహన కల్పించారు. జిల్లా వైద్యాధికారి లక్ష్మణ్ సింగ్ మాట్లాడారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి పొగాకు నియంత్రణపై అవగాహన సమావేశాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి శిరీష, జిల్లా కార్మిక శాఖ అధికారి సురేందర్, జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిష్టయ్య, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ రాజన్న, డెమో వేణుగోపాల్, సుధాకర్, ఎంపీడీవోలు, మున్సిపల్, పోలీస్, వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయంలో కొత్తపుస్తకాలు

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలోని గ్రంథాలయంలో కొత్త పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని గ్రంథాలయ పాలకులు పెద్ద బూరి శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు అత్యంత అవసరమైన పుస్తకాలు ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం విడుదల చేస్తున్న ఉద్యోగ నోటిఫికేషన్‌కు అవసరమైన పాఠ్య పుస్తకాలను పాఠకులు కోరిన వెంటనే జిల్లా గ్రంథాలయ చైర్మన్ పున్న రాజేశ్వర్ దృష్టికి తీసుకువెళ్లగా.. ఆయన సానుకూలంగా స్పందించి 20వేలకుపైగా విలువ చేసే పుస్తకాలను లింగంపేట్ గ్రంథాలయానికి సరిపడా అందజేసినట్టు తెలిపారు.

కష్టపడితేనే.. ఉన్నతస్థాయికి

- విద్యార్థులతో కలెక్టర్ జితేశ్ వి పాటిల్

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్/పిట్లం

విద్యార్థులు పట్టుదలతో ముందుకు సాగాలని కష్టపడితేనే ఉన్నతస్థాయికి చేరుకోగలమని కలెక్టర్ జితేశ్ వి పాటిల్ విద్యార్థులకు హితబోధ చేశారు. 10వ తరగతి విద్యార్థులు కష్టంగా కాకుండా ప్రతి ఒక్క సబ్జెక్టు ను ఇష్టం గా చదవాలని అన్నారు. తాను కూడా మహారాష్ట్రలోని మారుమూల గ్రామం నుండి కష్టపడి ఉన్నత స్థాయికి వచ్చానని.. మనం సాధించాలని అనుకుంటే దక్కనిది ఏదీ ఉండబోదని అన్నారు. పెద్దకొడప్‌గల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలను మంగళవారం తనిఖీ చేశారు. మన ఊరు మన బడి లో భాగంగా కొనసాగుతున్న అదనపు గది నిర్మాణ పనులు పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. విశాలమైన ప్రాంగణంలో పాఠశాల ఉందని అన్నారు. మెస్త్రీలను కొద్ది సేపు కన్నడ భాషల్లో సంభాషణలు చేశారు. అక్కడి నుండి పాఠశాలలో నిర్మించిన షటిల్ కోర్టులో స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి షటిల్ ఆడారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి లక్ష్యం నిర్దేశించికొని ఆ వైపు ప్రయాణం సాగించాలని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పేద విద్యార్థుల కోసం కష్ట పడి పని చేస్తే విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థాయిలో ఉంటారని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ రాజా గౌడ్, ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, ఎంపీడీఓ రాణి, సొసైటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి, ఎంపిఓ సూర్యకాంత్, సర్పంచ్ తిర్మల్‌రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు చంద్రకాంత్, నాగభూషణం, హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పెద్దకొడప్‌గల్‌లో పనులు పరిశీలిస్తున్న కలెక్టర్.. పిట్లంలో విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత


అంతరాష్ట్ర ట్రైనింగ్‌లో ప్రతిభ.. దేశానికే గర్వకారణం

పిట్లం : అంతరాష్ట్ర జూనియర్ రెడ్ క్రాస్ ట్రైనింగ్‌లో ప్రతిభ కనబరచడం దేశానికే గర్వకారణమని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో కురుక్షేత్ర పట్టణంలో ఏడు రోజులపాటు నిర్వహించిన ట్రైనింగ్ క్యాంపులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటో , ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హర్యానా రాష్టం కురుక్షేత్ర పట్టణములో జనవరి 7వ తారీకు నుండి 13వ తారీకు వరకు దేశవ్యాప్తంగా ఒక్కో రాష్టం నుంచి 12 మంది విద్యార్థులను ఎంపిక చేయగా తెలంగాణ కామారెడ్డి జిల్లా పిట్లం మండల బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని మన్నే అంకిత తోపాటు బ్లూ బెల్స్ పాఠశాల విద్యార్థులు ఎంపికయి అక్కడ నిర్వహించిన పక్కి స్టార్ కాంపిటేషన్ లో రాఘవ , సోలో డ్యాన్స్ లో హన్సిక , స్పీచ్ లో మిశబ్ మోబీన్ లు 2 వ స్థానం దక్కించుకోగా , గ్రూపు స్కిట్ మిస్బా , బేబీ , తేజస్విని , హన్సిక , కార్తిక , రాఘవ , గ్రూప్ సాంగ్ లో రెండవ స్థానంలో నిలిచారని రంగోలి కాంపిటేషన్లో గ్రూపుగా మొదటి స్థానం నిలిచారని క్విజ్ కాంపిటీషన్లో గర్ల్స్ , బాయ్స్ ఇరువురు రెండవ స్థానంలో నిలిచారన్నారు. రాష్ట్రం విడిచి దూరము వెళ్లి కష్టపడి ప్రతిభ కనబరచడము గొప్ప విషయమని ఆయన కొనియాడారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటో, ప్రశంస పత్రాలు అందజేశారు. అనంతరం రెడ్ క్రాస్ సభ్యులు కలెక్టర్‌కు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర కమిటీ సభ్యులు సంజీవరెడ్డి , ఆర్డీఓ రాజా గౌడ్, బాన్సువాడ డివిజన్ చైర్మన్ వేణుగోపాల్ , మండల బుడల నవీన్ , నాయకులు విజయ్, శ్రీనివాస్ రెడ్డి , లచ్చిరెడ్డి , సభ్యులు బొడ్డ రాజు , రాజ మల్లయ్య పాల్గొన్నారు.

సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి

- జిల్లా చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

నవతెలంగాణ-నిజామాబాద్


పలువురు బాలికలకు సన్మానం

ఆడపిల్లలు సమాజానికి మణిహారమని, ఆడపిల్లల్ని చదివించి ఉన్నత స్థాయిలో నిలబెట్టాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ దాదాన్న గారి విట్టల్ రావు తెలిపారు.జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు మంగళవారం నిజామాబాద్ నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్లో జిల్లా మహిళ, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావ్ మాట్లాడుతూ.. ప్రతి కుటుంబంలో బాలికలను ఉన్నత చదువులు చదివించాలని తల్లిదండ్రులను కోరారు. సమాజానికి ఆడపిల్లలు మణిహారం లాంటివారని వారిని చదివించి ఉన్నత స్థాయిలో నిలబెట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు. అనంతరం మహిళా కమిషనర్ సభ్యురాలు సుదం లక్ష్మి, జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్, సీనియర్ సివిల్ జడ్జి డిఎల్ఎస్ఏ సెక్రెటరీ పద్మావతి, డీసీపీ అరవింద్ బాబు తదితరులు మాట్లాడారు. జిల్లాలో గల గర్ల్ ఛాంపియన్స్‌కు సన్మానం చేశారు.

భూమిని సర్పంచ్ కబ్జా చేశాడు..

సెల్‌టవర్ ఎక్కి వ్యక్తి ఆత్మహత్యాయత్నం


బాలరాజు గౌడ్‌తో మాట్లాడుతున్న పోలీసులు

నవతెలంగాణ-కామారెడ్డిటౌన్

తన భూమిని గ్రామ సర్పంచ్ కబ్జా చేశాడని ఆరోపిస్తూ కామారెడ్డి జిల్లా గర్గుల్ గ్రామానికి చెందిన బాలరాజు గౌడ్ అనే వ్యక్తి సోమవారం సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. కామారెడ్డి పట్టణానికి సమీపంలోని ఓ ఫంక్షన్ హాలుకు ఎదురుగా ఉన్న సెల్ టవర్ ఎక్కి దూకుతానని బెదిరించాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. గర్గుల్ గ్రామంలో సర్వే నంబర్ 310/4 లో ఎకరం భూమి ఉందన్నారు. ఆ భూమిని గ్రామ సర్పంచ్ రవితేజ గౌడ్ కబ్జా చేశాడని ఆరోపించారు. తన అనుమతి లేకుండానే ఆక్సిజన్ పార్కు ఏర్పాటు చేసి మొక్కలు నాటారని, భూమి గురించి అడిగితే ఆ భూమి తనది కాదని, ఫేక్ పాస్ బుక్ ఉందని బుకాయిస్తున్నాడని వాపోయాడు. ఈ విషయమై అధికారులకు ఫిర్యాదు చేస్తే సర్వేయర్ వచ్చాడని, సర్వే చేయకుండా సర్పంచ్ అడ్డుకున్నారని ఆరోపించారు. దేవునిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే అప్పటి ఎస్సై శ్రీకాంత్ తనను బెదిరించాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అండ చూసుకుని సర్పంచ్ కబ్జాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. సర్పంచ్‌పై చర్యలు తీసుకొని తన భూమిని తనకు ఇప్పించే వరకూ కిందకు దిగబోనని భీష్మించుకూర్చున్నాడు. రెండు గంటల పాటు గ్రామస్తులు, కుటుంబీకులు, పోలీసులు సముదాయించడంతో కిందకు దిగడంతో అక్కడున్న వారు ఊపిరిపీల్చుకున్నారు.

బతుకులు ఆగమైతున్నయ్ సారు

- కలెక్టర్, అధికారుల కాళ్లపై పడ్డ మంచిప్ప నిర్వాసితులు

నవతెలంగాణ-మోపాల్


అధికారుల కాళ్లు మొక్కుతున్న బాధితులు

రీ డిజైన్ పేరుతో వేలాది ఎకరాల్లో ముంపు వాటిల్లడంతో తమ బతుకులు ఆగమైతున్నయ్ అని, తమ పిల్లల భవిష్యత్తు దెబ్బతింటుందని మంచిప్ప నిర్వాసితులు వాపోయారు. పనులు ఆపించాలని, పాత డిజైన్ ప్రకారం పనులు చేయించాలని కలెక్టర్ నారాయణరెడ్డి, అధికారులపై కాళ్లపై పడి వేడుకున్నారు. నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలంలోని ముదక్‌పల్లిలో కంటివెలుగు శిబిరాన్ని పరిశీలించేందుకు వెళ్తున్న కలెక్టర్ వాహనశ్రేణిని మంగళవారం భూ నిర్వాసితులు అడ్డుకొని తమ గోడు వెల్లబోసుకున్నారు.

వివరాలు మెయిన్‌లో..

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్

బుధవారం 25 జనవరి 2023

క్రీడాకారులకు అభినందన

నవతెలంగాణ-ముప్కాల్

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలోని కనకల్ గ్రామంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాల 'ఓపెన్ టు ఆల్ కబడ్డీ' టోర్నమెంట్లో ముప్కాల్ జట్టు అద్భుత ప్రదర్శన కనబరుస్తూ మొదటి బహుమతితో పాటు రూ. 50 వేల నగదును సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా మంగళవారం ముప్కాల్ జట్టు క్రీడాకారులను కబడ్డీ అసోసియేషన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కె.గంగాధర్ ప్రత్యేకంగా అభినందించారు. ఆయనతో పాటు చైతన్య యువజన సంఘం చైర్మన్ అంజయ్య, అధ్యక్షులు గద్దల గంగారం, సభ్యులు సాయన్న, మునిరోద్దీన్, గంగరాజు తదితరులు సైతం క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కబడ్డీ జట్టు క్రీడాకారులు ప్రదీప్, ముస్కు శ్రీను, హరీష్, ఇలియాస్, మహేష్, రాకేష్, గురు, దత్తు పాల్గొన్నారు..

ఫైబ్రో స్కాన్ శిబిరానికి విశేష స్పందన



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని మామిడిపల్లి చౌరస్తా వద్దగల లైఫ్ హాస్పిటల్‌లో మంగళవారం ఉచిత ఫైబ్రో స్కాన్ పరీక్షలు నిర్వహించారు. ఊబకాయం, ఫ్యాటీ లివర్ ఉన్నవారికి, మద్యపానం అలవాటు ఉన్నవారికి, షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు భాను రామగిరి, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మరమ్మతులకు నోచుకోని రహదారి

- రెండేళ్లుగా కలగని మోక్షం
- రైల్వేస్టేషన్‌కు వెళ్లేందుకు తప్పని ఇబ్బందులు

నవతెలంగాణ-మోర్తాడ్

జాతీయ రహదారి 63 నుండి స్థానిక రైల్వే స్టేషన్‌కి వెళ్లే రహదారి భారీ వర్షాలకు కొట్టుకుపోయి రెండు సంవత్సరాల గడుస్తున్నా మరమ్మత్తులకు మోక్షం కలగడం లేదు. గ్రామీణ ప్రాంత ప్రజలకు రైల్వే సౌకర్యాలను కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వాలు చర్యలు తీసుకొని రైల్వే లైన్ ఏర్పాటు చేసినప్పటికీ మండల ప్రజలు రైల్వే స్టేషన్‌కు వెళ్లలేక అవస్థలు పడుతున్నారు. 2021లో కురిసిన భారీ వర్షాలకు రహదారి పూర్తిగా కొట్టుకుపోయింది. నేటి వరకు రైల్వే స్టేషన్‌కు వెళ్లడానికి పూర్తిస్థాయి రహదారి లేదు. రైల్వే స్టేషన్ కి వెళ్లాలంటే నీటి ప్రవాహాన్ని దాటుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. లేకపోతే సుమారు ఒక కిలోమీటర్ రైల్వే ట్రాక్ గుండా నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. జాతీయ రహదారి వద్ద వాహనాలను నిలిపి స్టేషన్‌కు కాలినడకన వెళ్లాల్సి వస్తుంది. ప్రస్తుతం రైల్వేస్టేషన్‌కు రెండు ప్యాసింజర్ రైళ్లతో పాటు 10 వరకు గూడ్స్ రైళ్లు వెళ్తుంటాయి. ఉదయం కరీంనగర్, సాయంత్రం నిజామాబాద్ హైదరాబాద్ వెళ్లే రెండు రైళ్లు ఈ స్టేషన్ గుండానే వెళ్తాయి. హైదరాబాద్ నిజామాబాద్ వెళ్లాల్సిన ప్రయాణికులకు స్టేషన్‌కు వెళ్లాలంటే అవస్థలు తప్పడం లేదు. మొండి వాగుపై పైప్ లైన్‌తో కూడిన వంతెన ఏర్పాటు చేయడం వల్ల భారీ వర్ష ప్రవాహానికి రహదారి పూర్తిగా కొట్టుకుపోయింది. స్టేషన్ నిర్మాణం నుండి ఇప్పటివరకు మూడుసార్లు రహదారి చెడిపోగా ప్రస్తుతం రెండేళ్ల నుండి మరమ్మత్తులు కానీ పూర్తిస్థాయి వంతెన నిర్మాణానికి గాని అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. పైప్లైన్ నిర్మాణ సమయంలోనే ప్రజలు వంతెన నిర్మాణం చేపట్టాలని కోరిన రైల్వే కాంట్రాక్టర్ పైప్‌లైన్‌తో కూడిన వంతెన రహదారిని ఏర్పాటు చేశాడు. వర్షాకాలంలో భారీ వర్షాలకు రోడ్ పూర్తిగా కొట్టుకపోయి రైల్వే స్టేషన్ కి వెళ్లలేకపోతున్నారు. తక్షణమే రైల్వే అధికారులు, ప్రభుత్వం స్పందించి రైల్వే స్టేషన్‌కు పూర్తిస్థాయి వంతెనతో కూడిన రహదారిని ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



కొట్టుకుపోయిన రహదారి

పెండింగ్ మెస్‌బిల్లులను వెంటనే చెల్లించాలి

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ల ఎదట ధర్నా

నవతెలంగాణ-కంఠేశ్వర్

పెండింగ్ మెస్‌బిల్లులను వెంటనే చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు నవాతే ప్రతాప్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా స్కాలర్షిప్ 3500 కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న మెస్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలో రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. లేకుంటే శీతాకాల అసెంబ్లీ సమావేశాలను అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రసాద్, పరమేష్, నవీన్, శ్రీను, రమేష్, సంతోష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

నేడు గూపన్ పల్లి గంగస్థాన్ -2 శ్రీ రేణుక మాత దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శ్రీ రేణుక మాత దేవాలయంలో రూ.10 లక్షలతో ప్రహరీ గోడ, వంట గదుల నిర్మాణం కోసం రాష్ట్ర ఆర్టిసి కార్పొరేషన్ చైర్మన్ నిజామాబాద్ గ్రామీణ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్థన్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ విజీ గౌడ్, కార్పొరేటర్ చిటికెల శ్రీనివాసరెడ్డి, బైకాన్ ఒడ్డెన్నా బీఆర్ఎస్ అధ్యక్షుడు చాకలి శంకర్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు దుడ్డు పోతన్న, పైడిపిట్ల మోహన్, మంతం శశి కుమార్, చింతల రాజు, పిట్టల భూమన్న, ఆఫీస్ రాజన్న, మాజీ సర్పంచ్ చింతకుంట రాజేంధర్, భక్తులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

మధ్యాహ్న భోజన కార్మికులకు నిధులు పెంచాలి



ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కారికులు

నవతెలంగాణ-మాక్లూర్

బడ్జెట్లో మధ్యాహ్న భోజన కార్మికులకు నిధులు పెంచి, సమస్యలు పరిష్కరించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి తోపునూరు చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదు టధర్నా చేసి తహసీల్దార్ శంకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ.. గత అసెంబ్లీలో ముఖ్య మంత్రి రూ. 2000 రూపాయలు మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచుతున్నట్లు ప్రకటించారన్నారు. పెంచిన వేతనం జీవో ఇంతవరకు ఇవ్వలేదని తెలిపారు. కోడిగుడ్లు ప్రభుత్వమే సప్లై చేయాలని, వంట పాత్రలు కొత్తవి ఇవ్వాలని, ఇతర సమస్యలన్నీ పరిష్కరించాలని గుత్ప జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో పనిచేస్తున్న ఏజెన్సీని తిరిగి పనిలోకి తీసుకోవాలని కోరారు. ఈనెల 31న మూకుమ్మడిగా రాజీనామా చేస్తామని, మధ్యాహ్న భోజన పథకాన్ని నిలిపివేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో కొండ గంగాధర్, కెవిపిఎస్ నాయకుడు పద్మారావు, సాయమ్మ, బాలరాజు, లక్ష్మిరాజవ్వ, కార్మికులు పాల్గొన్నారు.

రేపటి ర్యాలీని విజయవంతం చేయాలని

నవతెలంగాణ-మోపాల్

ఈనెల 26న నిర్వహించే ట్రాక్టర్ల ర్యాలీని విజయవంతం చేయాలని

ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య, ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కంజర భూమయ్య కోరారు. మోపాల్ మండల కేంద్రంలో ర్యాలీ కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలనే డిమాండ్‌తో ఈనెల 26న నిర్వహించే ట్రాక్టర్ల వాహనాల ఊరేగింపు ర్యాలీకి అధిక సంఖ్యలో రైతులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని పార్లమెంట్లో ఆమోదించాలని, రైతు ఉద్యమం సందర్భంలో అక్రమంగా రైతులపై మోపిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని, విద్యుత్ సవరణ బిల్లును విరమించుకోవాలని, రైతుల అప్పులన్నీ మాఫీ చేయాలని, రైతు సమస్యలను పరిష్కరించాలని, ఉపాధి హామీ కూలీలకు రోజుకి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షుడు ఒగ్గు ఎర్రన్న ,అగ్గు చిన్నయ్య, బండమీది నర్సయ్య, వేల్పూర్ గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

అదనపు తరగతి గదుల పనులు ప్రారంభం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను సర్పంచ్ సక్కరం అశోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మన ఊరు మనబడిలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా మంజూరైన నిధులతో అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు తెలిపారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదులకు రూ. 6లక్షలు, పహరి గోడకు రూ.4 లక్షలు నిధులు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ అభివద్ధి కమిటీ అధ్యక్షులు ముకేష్, ప్రధానోపాధ్యాయులు చంద్రమోహన్, శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

ఏసీడీ పేరుతో భారాలు వేయొద్దు

- సీపీఐ(ఎం) నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు

నవతెలంగాణ-ఆర్మూర్

ఏసీడీ పేరుతో ప్రజలపై భారాలు వేయడం సరైనది కాదని సీపీఐ(ఎం) నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని శాస్త్రి నగర్‌లోగల పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కరోనా తర్వాత ప్రజలంతా ఆర్థిక భారాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నటువంటి సందర్భంలో ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారిటీ పేరుతో ప్రజలపై భారాలు వేయటం సిగ్గుచేటని అన్నారు. అదనపు చార్జీల పేరుతో సామాన్య ప్రజలపై అదనపు భారాలు వేసి ప్రజల నడ్డి విరిచే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని తెలిపారు. ప్రజల సంపదను ఉపయోగించి ఉత్పత్తి చేసినప్పటికిని వాటిని ప్రైవేట్ పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పజెప్పాలని పెట్టుబడిదారులకు లాభాలు తీసుకురావడానికి సామాన్య ప్రజలపై భారాలు వేస్తున్నారని అన్నారు. ప్రజలు ఇల్లు కిరాయి కట్టలేక, పిల్లలను చదివించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఒక నెల కట్టకపోతే కట్ చేస్తున్నారని అన్నారు. ఎలాంటి నోటీసు ఇవ్వకుండా సమాచారం ఇవ్వకుండా అధిక బిల్లులు వసూలు చేయటం పాలకులకు తగదని అన్నారు. ఏసీడీ పేరుతో వసూలు చేస్తున్న డబ్బులను వెంటనే తిరిగి ప్రజలకు ఇవ్వాలని, పెట్టుబడిదారుల దగ్గర నుండి నెల నెల రావలసిన వేలరూపాయలు వసూలు చేసి పేద ప్రజలకు భారాలు లేకుండా చూడాలని తెలిపారు. ఇప్పటికే రైతులకు మోటార్లకు మీటర్లు పెట్టాలని ఒకవైపు కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి చేస్తుంటే దానిపై రాష్ట్ర ప్రభుత్వం పోరాటం చేయకుండా వత్తాసు పలకటం ఏంటని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారాలు వేయటానికి పూనుకున్నారని తెలిపారు. సమావేశంలో పార్టీ ఏరియా కార్యదర్శి పల్లపు వెంకటేష్, ఏరియా కమిటీ సభ్యులు తాటి భూమన్న, సిద్దాల నాగరాజు, సదమస్తుల అశోక్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్‌బాబు

ప్రశాంత్‌రెడ్డిని దూషిస్తే గ్రామాల్లో తిరగనివ్వం

మండల బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-ఏర్గట్ల

మంత్రి ప్రశాంత్ రెడ్డిని ఎంపీ అరవింద్ అకారణంగా దూషిస్తే బాల్కొండ నియోజకవర్గంలోని ఏ గ్రామంలో తిరగనీయబోమని ఏర్గట్ల మండల బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పూర్ణానందం, ఎంపీపీ ఉపేంధర్ రెడ్డి, జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, సర్పంచ్ గుల్లే లావణ్య గంగాధర్, ఎంపీటీసీ జక్కని మధుసూదన్ మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజల కోసం అనునిత్యం శ్రమించే మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని ఎంపీ అరవింద్ పదే పదే దూషిస్తే సహించేది లేదని అన్నారు. బాండ్ పేపర్ రాసిచ్చి పసుపు రైతులను మోసం చేసిన అరవింద్‌ను రైతులు తాళ్ళ రాంపూర్ లో, పక్కన గల కోరుట్ల నియోజవర్గంలో తరిమికొట్టింది మరిచిపోయాడా అని ఎద్దేవా చేశారు. దమ్ముంటే ప్రధానిని ఒప్పించి పసుపుబోర్డు తేవాలని అన్నారు. మండలంలో ఇప్పటివరకు ఒక్క అభివద్ధి పనిని ఆయన తేలేదని, కనీసం ప్రజలు అనారోగ్యంతో వైద్యం చేయించుకుంటే ఒక్క పీఎం సహాయనిధి కూడా తీసుకురాలేదని, ఏ ముఖం పెట్టుకొని మా మండలంలో అడుగుపెడతావని ప్రశ్నించారు. ఇది చాలదన్నటు బాల్కొండ నియోజకవర్గ రైతులకు పసుపు వంట పండించడం రాదని అవమానించాడని, మరోసారి రైతులు ఆయన్ను తరిమికొట్టే కాలం ఇంకెంతో కాలం లేదని అన్నారు. ఫేక్ సర్టిఫికెట్ తో డిగ్రీ సంపాదించి ఇతరుల పట్ల ఎలా మెలగాలో ఇంగిత జ్ఞానం లేదని విమర్శించారు. కార్యక్రమంలో తడపాకల్ సర్పంచ్ పత్తిరెడ్డి ప్రకాష్, ఉపసర్పంచ్ లోలం అశోక్, నాయకులు లక్కం నర్సయ్య, పౌలింగ్, కూతురు సాయన్న, ఇబ్రహీంపట్నం నరేష్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

సీడీపీ ప్రొసీడింగ్ కాపీల పంపిణీ

- జిమ్ భవనం, కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఖిల్లా రోడ్డు లోని శ్రీ విజయ్ కిసాన్ మున్నూరు కాపు సంఘం అదనపు భవనాల నిర్మాణానికి 25 లక్షల ఎమ్మెల్యే కోట సీడీపీ నిధులు మంజూరు చేసి ప్రొసీడింగ్ కాపీలని సంఘం సభ్యులకు మంగళవారం అందచేశారు. సిడిపి నిధులతో నిర్మించిన ఓపెన్ జిమ్, కమ్యూనిటీ హాల్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ బిగాల మాట్లాడుతూ..నిజామాబాద్ నగరాన్ని సుందరంగా తీర్చి దిద్దేనందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని అన్నారు. వర్ని రోడ్డు నుండి నాగారం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేస్తామని తెలిపారు. ఐటీ హబ్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, న్యాక్ భవనాలను నిర్మిస్తున్నామని అన్నారు. రఘునాథ చెరువు వద్ద మినీ ట్యాంక్ బండ్ నిర్మిస్తున్నామని, అతి త్వరలో నే ప్రారంభిస్తామని తెలిపారు. కులసంఘాలని గౌరవించుకోవాలనే ఉద్దేశంతో విజయ్ కిసాన్ మున్నూరు కాపు సంఘం 5 తర్పలకి ఒక తర్పకి 5 లక్షల చొప్పున సీడీపీ నిధులను మంజూరు చేశామని అన్నారు. ఖిల్లా రోడ్డు లో శ్మశాన వాటికని నిర్మిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతూ కిరణ్, నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, శంబుని గుడి చైర్మన్ మల్కాయి మహేందర్, బాలకిషన్, సిర్ప రాజు, ఎర్రం గంగాధర్ విజయ్ కిసాన్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు గంట లింగం, ఉపాధ్యక్షులు శంకుర్ నర్సయ్య, కార్యదర్శి నరాల రత్నాకర్, సుంకరి భూమన్న, దాయ లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.



ప్రొసీడింగ్ కాపీలను అందజేస్తున్న ఎమ్మెల్యే

ఉమ్మెడ, సిహెచ్ కొండూర్ లిఫ్ట్ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-నందిపేట్

మండలంలోని సిహెచ్ కొండూరు, ఉమ్మెడ గ్రామాల లిఫ్ట్ చైర్మన్లుగా ఉప్పరి ఓంకార్, వైస్ చైర్మన్‌గా కొండూరు భూమేష్ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి పాపయ్య సొసైటీ ఇన్చార్జ్ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో కొండూరు గ్రామంలో ఎన్నిక నిర్వహించారు. దాదాపు వెయ్యి ఎకరాల ఆయకట్టు గల లిఫ్ట్ ప్రాజెక్టుకు 9 మంది డైరెక్టర్లతో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను ఐదు సంవత్సరాలకు ఓసారి నిర్వహిస్తున్నట్టు ఎన్నికల అధికారి పాపయ్య తెలిపారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ కొండూరు భూమేష్ మాట్లాడుతూ..... తమపై నమ్మకం ఉంచి లిఫ్ట్ చైర్మన్, వైస్ చైర్మన్‌గా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. డైరెక్టర్లందరి సముచిత నిర్ణయాలతో లిఫ్ట్ బాగోగులను సక్రమంగా నిర్వహించి రైతులకు నీటిని అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెండు గ్రామాల సర్పంచులు రాముడ పోశెట్టి, ప్రభాకర్, ఎంపిటిసిలు డి రాజు,మనోజ్ రావు, ఉప సర్పంచ్ మంగి సందీప్, ఆయాగ్రామాల వీడిసి అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన లిఫ్ట్ కార్యవర్గం

సీసీ రోడ్డు పనులకు పూజ

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

మండలంలోని గుండారం గ్రామంలో జడ్పీటీసీ నిధుల నుండి సి సి రోడ్డు నిర్మాణం పనులకు భూమి పూజచేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొల్లెంక సుమలత గోపాల్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మణ్‌రావు, ఎంపీటీసీ అంకల గంగాధర్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీధర్, ఉపసర్పంచ్ శంకర్ రెడ్డి , బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఉమాపతి, వీడీసీ అధ్యక్షులు శేఖర్ కోశాధికారి ఒంటెల రాజా రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

కవియాత్రకు ప్రశంసలు

తొగర్ల సురేష్‌ను అభినందించిన భాషా సాంస్కృతిక శాఖ అధికారులు



సురేష్‌ను అభినందిస్తున్న అధికారులు

నవతెలంగాణ-ముప్కాల్

ఒకవైపు పోలీసు ఉద్యోగం, మరోవైపు తీరిక సమయాల్లో కవి రచయితగా ప్రాచుర్యం పొందుతున్నారు. ముప్కాల్ పోలీసు స్టేషన్లో ఏఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న తొగర్ల సురేష్.. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో తన కవితలు, రచనలను పరిచయం చేస్తూ పెద్దల మన్ననలను పొందుతున్నారు. ఆయన రచించిన కథల సంపుటి పుస్తకాలైన జావలి, దేవకన్య పిల్లల కథలు (బాల సాహిత్యం) లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాషా సాంస్కతిక శాఖ తరుపున హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో తొగర్ల సురేష్ ను సోమవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాషా సాంస్కతిక శాఖ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బంగారు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని పడకల్ గ్రామంలో బంగారు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం, కళ్యాణ మహోత్సవం మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా పలు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామావృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 26 వరకు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సర్పంచుల సంఘం మండలఅధ్యక్షుడు పుప్పాల శ్రీనివాస్ తెలిపారు.

పద్మశాలీ, ముదిరాజ్ సంఘాలకు నిధులు మంజూరు చేయండి

- ఆర్టీసీ చైర్మన్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు వినతి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

జక్రాన్‌పల్లి గ్రామ పద్మశాలి పెద్ద సంఘం సభ్యులు, ముదిరాజ్ సంఘ సభ్యులు తమ సంఘాలకు అభివద్ధికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌కు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తారని హామీనిచ్చారని సంఘాల నాయకులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రకళ బాలకిషన్, ఎంపీటీసీలు గడ్డం గంగారెడ్డి తలారి మరియా సతీష్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నట్ట భోజన్న, పిఎసిఎస్ చైర్మన్ ఆర్మూర్ గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘానికి ఐదు లక్షల మంజూరు

నవతెలంగాణ-మోపాల్

ముదిరాజ్ సంఘ భవనం నిర్మాణంకోసం ఎమ్మెల్యే ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ సిడిపి నిధుల నుండి 5 లక్షలు మంజూరు చేశారు. ముదిరాజ్ సంఘం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని మోపాల్ మండలంలోని బాడ్సి, సింగంపల్లి గ్రామ ముదిరాజ్ సంఘ సభ్యులు మొచ్చ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను ఆయన నివాసంలో మంగళవారం కలిశారు. వెంటనే ఆయన స్పందించి నిధులు మంజూరుచేయడంతో హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గొడుగు రాజు, పిల్లి గంగాధర్, ముచ్చ నారాయణ, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేసిన నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్


ఆలూర్ మండలకేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం లబ్ధిదారులకు పంపిణీచేశారు. సాకలి మోతే భోజన్నకు లక్షా 20వేలు, బార్ల చిన్ను బాయ్‌కి రూ.60వేలు, మార్ల చిన్న గంగారాంకు రూ. 30వేలు, గుండ్ల పడిగెల గంగారాంకు రూ.6వేలు, లక్ష్మికి 18,500, గోసం గంగాధర్‌కు రూ.14,500లకు, బంజ బక్కన్నకు రూ.7వేలు, నీలగిరి అఖిల్‌కు రూ.7వేలు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆలూరు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ వరం

- ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

సంక్షేమ పథకాల పితామహుడు కేసీఆర్ అని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు వినియోగించు కోవాలని ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరంగా మారిందని రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. జక్రాన్‌పల్లి గ్రామానికి చెందిన పి. గంగు భర్త మహేందర్‌కు లక్ష రూపాయల చెక్కును మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళ బాలకిషన్, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలంలోని సాలంపాడ్ శివారు నుంచి సాలూరు క్యాంప్ వెళ్లే నిజాంసాగర్ కెనాల్‌లో 12వ నెంబర్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం మంగళవారం లభ్యమైనట్టు బోధన్ రూరల్ ఎస్ఐ సందీప్ తెలిపారు. మృతుడికి సుమారు 55 నుంచి 60 సంవత్సరాల వయసు కలిగి ఉంటాడని, కావున మృతదేహాన్ని ఎవరైనా గుర్తిస్తే బోధన్ రూరల్ పోలీసులకు సంప్రదించాలని తెలిపారు.



గుర్తుతెలియని మృతదేహం

అదృశ్యమై.. శవమై..

● లక్ష్మిసాగర్ చెరువులో మహిళా మృతదేహం లభ్యం

నవతెలంగాణ-వర్ని

చందూర్ మండలంలోని మేడిపల్లి తండా గ్రామానికి చెందిన బిజుబాయ్ (50) అనే మహిళ మృతదేహం మంగళవారం గ్రామ సమీపంలోని లక్ష్మిసాగర్ చెరువులో లభ్యమైనట్టు ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం.. ఈ నెల 19న బిజుబాయ్ అదృశ్యమైనట్టు కుటుంబ సభ్యులు వర్ని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా ఓ మహిళ మృతదేహం మంగళవారం చెరువులో తేలటంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని బయటకు తీసి బిజుబాయ్ మృతదేహంగా గుర్తించారు. పంచనామా నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

బీఆర్ఎస్‌తోనే రైతుల అభివృద్ధి

● మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో స్పీకర్ పోచారం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

బీఆర్ఎస్ పార్టీతోనే రైతుల అభివృద్ధి సాధ్యమని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి పట్టణంలో నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ముత్యపు రాఘవుల ఫంక్షన్ హాల్‌లో ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గంతో ప్రమాణం చేయించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాశీ నారాయణ, వైస్ చైర్మన్ ఒంటరి సిద్దిరామిరెడ్డి పాలకవర్గం సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఉన్న పోచారం ప్రాజెక్టు కింద నాగిరెడ్డిపేట్, ఎల్లారెడ్డి మండలాల రైతులకు సాగునీరు అందిస్తుందని తెలిపారు. నూతన కమిటీ ద్వారా రైతులు ఆదాయం వచ్చే పంటలను సాగు చేసే విధంగా చూడాలన్నారు. గ్రామంలో రైతు వేదిక ద్వారా రైతులకు పంటలపై సూచనలు తెలియజేయాలన్నారు. రైతులు పండించే ప్రతి గింజ విలువైనదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వరి సాగులో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు. ఉమ్మడి జిల్లాలో లక్ష 25వేలపైన వరి పంట సాగు చేశారని, పంటలు పండించేటప్పుడు రైతులు పంట దిగుబడి పెంచుతూ పెట్టుబడి తగ్గించాలని సూచించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో లక్ష ఎకరాలు వరి పంటను సాగు చేస్తే 10 కోట్ల రూపాయలు ఆదాయం పెంచుకోవచ్చని రైతులకు సూచించారు. రైతులు అధిక దిగుబడి వచ్చే పంటలను సాగు చేయాలని సూచించారు.



ప్రమాణస్వీకారం చేయిస్తున్న స్పీకర్

నూతన కమిటీ రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉండాలి : ఎమ్మెల్యే సురేందర్

ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే సురేందర్ మాట్లాడుతూ పాలకవర్గం సభ్యుల అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. రైతులకు పాలకవర్గం అందుబాటులో ఉండాలని తెలిపారు. రైతుల కోసం రైతుబీమా, రైతుబంధు వంటి పథకాలు ప్రవేశపెట్టిన పథకాలు ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు, మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, జడ్పీటీసీ ఉషాగౌడ్, ఎంపీపీ మాధవి, నాగిరెడ్డిపేట్ జడ్పీటీసీ ఉమన్న గారి మనోహర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు జలంధర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సతీష్, పీఏసీఎస్ చైర్మన్ నర్సింలు, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మైనారిటీ రుణాలకు ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-బోధన్

మైనారిటీ కార్పొరేషన్ ద్వారా అందించే స్వయం ఉపాధి రుణాలకు బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారు ఒరిజినల్ ధ్రువ పత్రాలతో పాటు రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరుకావాలని ఎంపీడీవో తెలిపారు.

ఆన్‌లైన్ మేనేజ్‌మెంట్ లైసెన్స్‌పై అవగాహన

నవతెలంగాణ-రెంజల్

బోధన్ వ్యవసాయ సహాయ సంచాలకులు సంతోష్ ఆధ్వర్యంలో ఎరువుల ఆన్‌లైన్ మేనేజ్మెంట్ లైసెన్స్ సిస్టంపై అవగాహన కల్పించారు. మంగళవారం మండలంలోని సాటాపూర్ రైతు వేదికలో బోధన్ నియోజకవర్గంలోని బోధన్, రెంజల్, ఎడపల్లి, నవీపేట్ మండలాలకు చెందిన 96 మంది డీలర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బోధన్ వ్యవసాయ సహాయ సంచాలకులు సంతోష్, రెంజల్ మండలం వ్యవసాయాధికారి లక్ష్మీకాంత్‌రెడ్డి, మేడపల్లి మండల వ్యవసాయ అధికారి సిద్ధి రామేశ్వర్, 96 మంది డీలర్లు ఈ అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామాలయ పదవ వార్షికోత్సవం

నవతెలంగాణ-కోటగిరి

మండల కేంద్రంలోని శ్రీ రామాలయంలో 10వ వార్షికోత్సవ సందర్భంగా ప్రత్యేక పూజలు మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొల్లూరు కిషోర్ బాబు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ అమీద్, మాజీ సర్పంచ్ బర్ల గంగారం, పూజారి ప్రసాద్ శర్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

యాసంగి పంటలను నమోదు

నవతెలంగాణ-రెంజల్

యాసంగి పంట నమోదు కార్యక్రమంలో భాగంగా రెంజల్ వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రసాద్ క్షేత్రస్థాయిలో పర్యటించి వరి, శనగ, ఆయిల్ పంటలను పరిశీలించారు. రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్టు వివరించారు.

టమాట పంట పరిశీలన



రైతులకు సూచనలు చేస్తున్న ప్రతినిధులు

నవతెలంగాణ-రెంజల్

మండలం నీలాపేపర్ మిల్లు గ్రామాల్లో టమాట పంటను ఎఫ్ఎంసీ కంపెనీ ప్రతినిధులు మంగళవారం పరిశీలించారు. టమాట పంటలో వచ్చిన కాయ తులుసు పురుగు నివారణకు కోర్పమ అనే మందును వాడాలని కంపెనీ ఎగ్జిక్యూటివ్ సాయిప్రసాద్ పేర్కొన్నారు.

డబుల్ ఇండ్లు నిర్మాణాలు పరిశీలన

నవతెలంగాణ-జుక్కల్

డబుల్ ఇండ్ల నిర్మాణాలను పీఆర్ సూపర్‌వైజర్ రవి, సావర్‌గావ్ సర్పంచ్ కిషన్ పోవార్ మంగళవారం పరిశీలించినట్టు జేపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిషన్ పోవార్ మాట్లాడుతూ.. సావర్‌గావ్ జీపీకి చెందిన ఐదుగురు లబ్దిదారులకు డబుల్ బెడ్ రూంలు నిర్మించుకుంటున్నారని, వారికి వెంటనే బిల్లులు మంజూరు చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, పీఆర్ సూపర్ వైజర్, జేపీఎస్ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని అంతపూర్, పెద్దతడగూర్ గ్రామ శివారు ప్రాంతంలో పంటలను ఏఈఓ సతీష్, రైతు సమితి అధ్యక్షులు జక్కు గంగారాం మంగళవారం పరిశీలించారు. శనగా, జొన్న, మొక్కజొన్న, సోయాబీన్, ధనియా పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు.

చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద టీజేఎస్ పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ నిజ్జన రమేష్ చలో ఢిల్లీ పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి టీజేఎస్ పార్టీ ఇంచార్జి నిజ్జన రమేష్ మాట్లాడుతూ .. కోదండరామ్ నాయకత్వంలో ఢిల్లీలో కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో కేసీఆర్ తొమ్మిదేండ్ల పాలన - అభివృద్ధి వాస్తవాలు అనే అంశంపై సదస్సు నిర్వహించనున్నట్టు తెలిపారు. అదేవిధంగా విభజన హామీలను నెరవేర్చాలని జంతర్ మంతర్ దగ్గర దీక్ష చేయనున్నట్టు వివరించారు. జాతీయ స్థాయిలో ఉన్న మేధావులు, రాజకీయ పార్టీల నాయకులు ఢిల్లీలో జరిగే సదస్సుకు వస్తారని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ జన సమితి కామారెడ్డి జిల్లా కన్వీనర్ లక్ష్మణ్ యాదవ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చాకలి కుమార్, బోయిని రాజు ముదిరాజ్, మూలిగే రమేష్, యాదగిరి, సాయిలు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డీఆర్డీఓ

నవతెలంగాణ-భిక్కనూర్

మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయాన్ని డీఆర్డీఓ సాయన్న మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఉపాధి హామీ పనుల రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో డీఎల్పీఓ సాయిబాబా, ఎంపీడీవో అనంతరావు, ఎంపీఓ ప్రవీణ్ కుమార్, ఏపీవో రాధిక ఉన్నారు.



మాట్లాడుతున్న డీఆర్డీఓ సాయన్న

ఎమ్మార్వోకు సన్మానం

నవతెలంగాణ-భిక్కనూర్

బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నూతన ఎమ్మార్వోగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ప్రేమ్‌కుమార్‌ను శాలువా కప్పి మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ రెవెన్యూ సిబ్బందికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు రెడ్డిగారి రమేష్ రెడ్డి, బసవరెడ్డి, నర్సింలు, గణేష్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, శంకర్, లింగారెడ్డి, కొప్పుల శ్రీనివాస్, మల్లేష్‌రెడ్డి, కొండ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

పెస్టిసైడ్స్ దుకాణదారులు

ఆన్‌లైన్‌లో తప్పక దరఖాస్తు చేసుకోవాలి

● జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి

నవతెలంగాణ-బిచ్కుంద/కామారెడ్డిటౌన్

ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ దుకాణదారులు ఆన్‌లైన్‌లో లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకొని తమ దగ్గర ఉన్న స్టాక్ ఆన్‌లైన్ ద్వారా క్రయ విక్రయాలు జరపాలని జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం జుక్కల్ నియోజకవర్గంలోని ఆరు మండలాలలోని ఫర్టిలైజర్, సీడ్, పెస్టిసైడ్ దుకాణదారులకు ఆన్‌లైన్ దరఖాస్తులు తదితర విషయాలపై శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్య లక్ష్మి మాట్లాడుతూ.. దుకాణదారులు ఆన్లైన్ ద్వారా లైసెన్సులు పొంది క్రయవిక్రయాలు ఆన్లైన్ ద్వారానే నమోదు చేయాలని సూచించారు. రైతులు పెస్టిసైడ్స్ ఫర్టిలైజర్ సీడ్స్ కొనుగోలు చేసినప్పుడు ఒరిజినల్ బిల్లులు వారికి తప్పక ఇవ్వాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా క్రయ విక్ర యాలు జరిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదుతో పాటు దుకాణాలు సీజ్ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఏడీఏ నూతన్ కుమార్, టెక్నికల్ ఏవో నర్సింలు, వ్యవసాయ అధికారులు రాజు, నవీన్‌కు మార్, ప్రసాద్, మీరుద్దీన్, మండల విస్తీర్ణ అధికారులు, ఫర్టిలైజర్, పెస్టి సైడ్, సీడ్ దుకాణదారులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ డీలర్లకు అవగాహన..

కామారెడ్డిటౌన్ : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఫర్టిలైజర్ డీలర్లకు ఆన్‌లైన్ లైసెన్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడీఈ అపర్ణ మాట్లాడుతూ.. ఆన్లైన్ మేనేజ్‌మెంట్ సిస్టం ఫర్టిలైజర్స్ డీలర్ల కోసం ప్రభుత్వం కొత్త వెబ్‌సై ట్‌ను ప్రారంభించిందని డీలర్లకు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్‌లో ఒక్కసారి పొందుపరిచితే తర్వాత డిలీట్ చేయడానికి ఆప్షన్ లేదని, కావున డీలర్లు అప్రమత్తతతో ఆన్‌లైన్ మేనేజ్మెంట్ సిస్టంలో పొందుపరచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో డీలర్లు, కామారెడ్డి ఏవో తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డిటౌన్ : డీలర్లకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్రభుత్వానికి, ప్రజలకు వారధి మీడియా

● ఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్

ప్రభుత్వానికి, ప్రజలకు వారధి మీడియా అని ఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఆయన నవ తెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధి మీడియా అని అన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో నవతెలంగాణ ఎంతో కృషి చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో నవతెలంగాణ ఉమ్మడి జిల్లా మేనేజర్ సురేష్, ఏడీవీటీ డివిజన్ ఇంచార్జి నరేష్, రిపోర్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎస్పీ

నిధులు మంజూరు పట్ల హర్షం

● ఎంపీ, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-జుక్కల్

మండ లంలోని ఆయా గ్రామాలకు బీటీ రోడ్లు నిర్మించేందుకు గాను నిధులు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీ బీబీపాటిల్, ఎమ్మెల్యే హన్మంత్‌షిండే చిత్రపటాలకు మంగళవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు రవిపటేల్, చౌహన్ సంజీవ్, కపిల్ పటేల్, జాదవ్ సంజీవ్, బీఆర్ఎస్ నాయకులు నీలుపటేల్, సదు పటేల్, శీవాజీపటేల్, డోన్గాం రాజు, గిరజన తాండా ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

సాగుపట్ల అవగాహన కలిగి ఉండాలి

● శివాయిపల్లి గ్రామంలో రైతు క్షేత్ర పాఠశాల

నవతెలంగాణ-రాజంపేట్

మొక్కజొన్న సాగులో రైతులు అవగాహన కలిగి ఉండాలని హైదరాబాలోని కేంద్రీయ సమగ్ర సస్య రక్షణ సహాయ అధికారి రవిశంకర్ అన్నారు. మంగళవారం ఆయన శివాయిపల్లి గ్రామంలో మొక్కజొన్న, కూరగాయల సాగులో మెలకువలను రైతులకు తెలియజేశారు. ఎకరాకు 8 నుంచి 10 లింగాకర్షక బుట్టలను అమర్చుకొని పురుగుల ఉధృతిని గమనించి ట్రైకోగామా కార్డులను పైరు వివిధ దశలలో విడుదల చేసి అలాగే విషపు ఎరులను సుడులలో వేయడం ద్వారా పురుగు ఉధృతిని తగ్గించవచ్చని తెలియజేశారు. అలాగే రైతులకు లింగాకర్షణ బుట్టలు, ట్రైకోగామా కార్డులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ విట్టల్‌రెడ్డి, రైతులు బాలయ్య, నాగరాజు వ్యవసాయ విస్తీర్ణ అధికారి మన్యుష పాల్గొన్నారు.



మెలకువలను సూచిస్తున్న అధికారి

ప్రజలపై కరెంటు భారం సరికాదు



ధర్నా నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

నవతెలంగాణ-కోటగిరి

ప్రజలపై కరెంటు భారాలు మోపడం సరికాదని సీపీఐ మండల కార్యదర్శి విఠల్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ ముందు మంగళవారం సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఏఈ కృష్ణకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉచితాల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ అనునిత్యం వాడే కరెంటుపై భారాలను మోపడం అన్యాయమన్నారు. కరెంట్ చార్జీలతో పాటు నెల బిల్లులో ప్రతినెల సాధారణ వసూలు చేసే చార్జీలకు అదనంగా ఏసీడీ చార్జీల పేరుతో ప్రజలపై మోయలేని భారాలు మోపడం సరికాదని అన్నారు. ప్రతినెల ఇంధన సర్చార్జీలను పెంచుకోవడానికి డిస్ట్రిబ్యూటర్ కమిటీ (డిస్కం)లకు విద్యుత్ నియంత్రణ మండలి స్వేచ్ఛ కల్పించడాన్ని సీపీఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని విద్యుత్ వినియోగదారులపై భారాలు మోపే నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని, ఏసీడీ చార్జీలను వెంటనే ఉపసంహరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు నల్ల గంగాధర్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-దోమకొండ

అంధకారుల నిర్మూలన కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ శారదా, డీఎంఅండ్‌హెచ్‌వో లక్ష్మణ్‌సింగ్ అన్నారు. మండలంలోని అంచనూరు గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, సర్పంచ్ బూరని సమత స్వామిగౌడ్, ఎంపీడీఓ చిన్నరెడ్డి, ఎంపీఓ తిరుపతి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు

నవతెలంగాణ-రాజంపేట్

నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ పోతారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం దోమకొండ స్టేషన్ పరిధిలోని రాజంపేట్ మండలలోని అర్గొండ, తాడ్వాయి మండలంలోని సంతాయి పేట్, చిట్యాల, తాడ్వాయి గ్రామాల్లోని అనుమానాస్పద ప్రాంతాల్లో కోళ్ల ఫారాల్లో రైడ్ నిర్వహించినట్టు ఆయన తెలిపారు. ఎటువంటి ఎక్సైజ్ నేరాలకు పాల్పడినా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన సూచించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్స్ జీవన్, శరత్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ



అందజేసిన న్యూట్రిషన్ కిట్లతో గర్భిణులు

నవతెలంగాణ-భిక్కనూర్

మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో గర్భిణులకు మండల వైద్యాధికారి యేమామి న్యూట్రిషన్ కిట్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. న్యూట్రిషన్ కిట్లను గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా పుట్టబోయే పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఆరోగ్య సిబ్బంది, గర్భిణీలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకరావడమే లక్ష్యం

నవతెలంగాణ-పిట్లం

కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యమని ప్రముఖ విద్యావేత్త తోట లక్ష్మీకాంత్ అన్నారు. మంగళవారం మండలంలోని కుర్తి, రాంపూర్, గౌరారం, మద్దెల చెరువు, బొల్లాక్‌పల్లి, బండాపల్లి, కారేగావ్, కంబాపూర్, గోధుమేగావ్ గ్రామాలు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడం ఖాయమన్నారు. రిజర్వుడు నియోజకవర్గమైన జుక్కల్‌లో ఎట్టి పరిస్థితులలో కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోనుందని దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జయ ప్రదీప్, కృష్ణారెడ్డి, మహేందర్‌రెడ్డి, నారాయణరెడ్డి, మైసయ్య, శంకర్, నరేందర్, గంగారామ్ తదితరులు పాల్గొన్నారు.

షటర్లను వేలం వేయాలి

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోగల అద్దె షట్టర్లను బహిరంగ వేలం వేయాలని కలెక్టర్ ఆదేశించారని, కలెక్టర్ ఆదేశాల మేరకు బహిరంగ వేలం వేయాలని కోరుతూ గ్రామస్తులు గ్రామపంచాయతీ కార్యదర్శికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. వేలం వేయాలని కలెక్టర్ ఆదేశించినా పంచాయతీ అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే బహిరంగ వేలం వేయాలని కోరారు.

నియోజకవర్గంలో టీడీపీని బలోపేతం చేస్తాం

● రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ విట్టల్

నవతెలంగాణ-వర్ని

నియోజకవర్గంలో టీడీపీని బలోపేతం చేస్తామని రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ విట్టల్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఫిబ్రవరి మొదటి వారంలో చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మహాసభ నిజామాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. పార్టీ బలోపేతానికి చేపట్టవలసిన కార్యక్రమాలపై మంగళవారం హైదరాబాదులో ఎన్టీఆర్ ట్రస్ట్ భవనంలో సమావేశం నిర్వహించామని వివరించారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సదాశివనగర్

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గైని అనుసూయఅన్నారు. మంగళవారం మండలంలోని భూంపల్లి గ్రామంలో కంటి వెలుగు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సంబు లలితా బాయ్, జడ్పీటీసీ కమిలి నర్సింలు, సింగిల్ విండో చైర్మన్ గంగాధర్, బీఆర్ఎస్ నాయకులు రమేష్, దత్తురావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ వడ్ల రాజేందర్, సీహెచ్ఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరిస్తాం

నవతెలంగాణ-భిక్కనూర్

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరిస్తానని తహసీల్దార్ ప్రేమ్‌కుమార్ రేషన్ డీలర్లకు హామీ ఇచ్చారు. మంగళవారం రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో నూతన ఎమ్మార్వోగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ప్రేమ్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తమ సమస్యలను ఎమ్మార్వోకు వివరించారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మండలాధ్యక్షుడు చంద్రం, గాండ్ల సిద్ధి రాములు, రేషన్ డీలర్లు ద్యాగల నర్సింగ్ రావు, రమేష్, శ్రీనివాస్, రాజు, పోచయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తడి పొడి విధానంపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని తిప్పాపూర్ గ్రామంలోని రైతు వేదికలో పద్మశాలి సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రైతులకు తడి పొడి విధానంపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ అమృత రాజేందర్ వరిలో తడి సాగు పొడిసాగులో పాటించాల్సిన మెళకువలు, నీటి పొదుపు, నీటి వినియోగం, తెగుళ్ల నివారణ, దోమపోటు నివారణ, గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దాయరి సాయిరెడ్డి, ఏఈఓ అఖిలేష్, గ్రామ కో ఆర్డినేటర్ రవి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ లైసెన్స్ మేనేజ్మెంట్ సిస్టంపై శిక్షణ



అవగాహన కల్పిస్తున్న ఏడీఏ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని నడ్‌పల్లి రైతు వేదికలో నిజామాబాద్ రూరల్ డివిజన్‌లోని ఫర్టిలైజర్ రిటైల్ డీలర్లకు నూతనంగా ప్రవేశపెడుతున్న ఫర్టిలైజర్ ఆన్లైన్ లైసెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టంపై ఏడీఏ రాంబాబు ఆధ్వర్యంలో మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మోపాల్ వ్యవసాయ అధికారి రవీందర్ ఆన్లైన్ లైసెన్స్ మేనేజ్మెంట్ సిస్టంలో తీసుకు వచ్చిన మార్పులు, డీలర్లు దరఖాస్తు చేసుకునే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్త లపై శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ డివిజన్‌లోని వ్యవసాయ అధికారులు ప్రవీణ్ కుమార్, జాదవ్ హిరా, దేవిక, వెంకటేష్, నిజామాబాద్ డివిజన్లోని ఫర్టిలైజర్ రిటైల్ డీలర్లు పాల్గొన్నారు.

పలు ఆలయాల్లో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా మంగళవారం నగరంలోని పలు ఆలయాల్లో మంగళవారం నిర్వహించారు. నీల కంఠేశ్వర్ ఆలయంలో పూజలు నిర్వహించి నూతన రథాన్ని పరిశీలించారు. రథ సప్తమి సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని దేవాదాయ అధికారులని ఆదేశించారు. నాందేవ్ వాడలోని శ్రీ విఠలేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. కిషన్ గంజ్‌లోని శ్రీ కన్యక పరమేశ్వరి మాత ఆలయం లో పూజలు నిర్వహించారు. గంగ స్థాన్ లోని ఉత్తర తిరుమల క్షేత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతూ కిరణ్, నుడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి ,సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, సిర్ప రాజు, బిళ్ళ మహేష్, బీఆర్ఎస్ కార్పొరేటర్ లు, నాయకులు, ధర్మకర్తలు పాల్గొన్నారు.

సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి

- విద్యార్థినులకు కలెక్టర్ ఉద్బోధ
- స్వీయ ఆత్మరక్షణ తరగతులు ప్రారంభించిన జిల్లా పాలనాధికారి



పాల్గొన్న విద్యార్థులు.. (ఇన్‌సెట్లో)మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ-మోపాల్

జీవితం కష్టసుఖాల సమాహారమని, సమస్యలు వచ్చినప్పుడు కుంగిపోకుండా వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఉద్బోధించారు. ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే, జీవితంలో ఎదురయ్యే ఎలాంటి సమస్యనైనా అధిగమించవచ్చని అన్నారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని మోపాల్ మండలం బోర్గం(పి) పాఠశాలలో విద్యార్థినులకు స్వీయ ఆత్మరక్షణ కోసం ఏర్పాటు చేసిన కరాటే శిక్షణ తరగతులను కలెక్టర్ మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.. బాలికలు, యువతులకు స్వీయ ఆత్మరక్షణ అవసరం అని గుర్తించిన ప్రభుత్వం, ఆయా పాఠశాలల్లో సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ తరగతులను ఏర్పాటు చేసిందని, నెల రోజుల పాటు శిక్షణ అందిస్తారని తెలిపారు. విద్యార్థినులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎవరైనా అనుచితంగా, అమర్యాదకరంగా ప్రవర్తిస్తే, అలాంటి వారిని ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. బాలికలను అన్ని రంగాల్లో ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు విశేషంగా తోడ్పాటును అందిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకుని జీవితంలో చక్కగా స్థిరపడాలని కలెక్టర్ హితవు పలికారు. ఏదైనా సాధించాలంటే స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని సరైన మార్గంలో ముందుకెళ్లినప్పుడే విజయం వరిస్తుందని, లక్ష్య సాధనకు అడ్డదారులు ఉండవని అన్నారు. విద్యార్థి దశలో కష్టపడి చక్కగా చదువుకుంటే, జీవితమంతా సుఖ సంతోషాలతో కూడి ఉంటుందని, చదువును అశ్రద్ధ చేస్తే జీవితాంతం కష్టాలను ఎదుర్కొనే పరిస్థితికి తావు కల్పించినట్లు అవుతుందన్నారు. ప్రతిభ కలిగి ఉన్న వారు పోటీ పరీక్షల్లో నెగ్గి ప్రభుత్వ కొలువులు సంపాదిస్తున్నారని, ప్రైవేట్ కంపెనీలు కూడా ప్రతిభావంతులైన వారికి సాలీనా కోటి రూపాయల జీతం అందిస్తున్నాయని అన్నారు. అలాంటి ఆదర్శవంతులైన వారి జాబితాలో తాము కూడా చేరుతామనే గట్టి సంకల్పంతో ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని హితవు పలికారు. బాలికల పట్ల నేటి ఆధునిక సమాజంలోనూ అక్కడక్కడా ఇంకనూ వివక్ష నెలకొని ఉండడం దురదృష్టకరం అన్నారు. బాలికలు తమ ప్రతిభకు పదును పెడుతూ ఏ విషయంలోనూ ఎవరికీ తీసిపోమనే విషయాన్ని చాటి చెప్పాలన్నారు. పదవ తరగతి వార్షిక పరీక్షలకు చక్కగా సన్నద్ధం అయ్యి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. స్వీయ ఆత్మరక్షణ కోసం అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకుని ఆత్మస్థైర్యం పెంపొందించుకోవాలని సూచిం చారు. శిక్షణ తరగతులకు హాజరయ్యే బాలికలకు అవసరమైన యూనిఫామ్, 8, 9వ తరగతుల విద్యార్థినులకు షూస్, సాక్స్ సమకూరుస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. నాణ్యమైన విద్యా బోధనతో ప్రత్యేకతను చాటుకుంటున్న బోర్గం(పి) హై స్కూల్ అంటే తనకెంతో అభిమానమని, పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తప్పనిసరి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఆలపించిన గేయాలు, ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు సూదం లక్ష్మి జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ రావు, జీసీడీఓ లలిత, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్, పాఠశాల యాజమాన్య కమిటీ ప్రతినిధులు మల్లెపూల నవీన్, బైస సంగీత, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మ రక్షణకు కరాటేను నేర్చుకోవాలి

నవతెలంగాణ-ఆర్మూర్/నవీపేట్/భీంగల్

బాలికలందరూ ఆత్మ రక్షణకు కరాటే, కుంగ్‌ఫూ లను నేర్చుకోవాలని మండలంలోని చేపూర్ గ్రామ సర్పంచ్ ఇందు రూ సాయన్న అన్నారు. మంగళవారం గ్రామ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవంను నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, విద్యార్థినిలు పోకిరిల, జులాయిల నుండి తమను రక్షించుకునేందుకు కరాటే, కుంగుపు లాంటి విద్యలను నేర్చుకోవాలని అన్నారు. కరాటే మాస్టర్ భోజన్న విద్యార్థినులకు శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవరెడ్డి, వీడీసీ చైర్మన్ సంజీవ్, వార్డు సభ్యులు నర్సయ్య, సాయన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కస్తూర్బాలో కరాటే శిక్షణ

నవీపేట్ : జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మండలంలోని మోకన్ పల్లి కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులకు మంగళవారం కరాటే శిక్షణను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంఈఓ గణేష్ రావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బాలికలకు స్వీయ రక్షణ ఎంతో అవసరమని అన్నారు. కాబట్టి రక్షణకు కరాటే ఎంతో ఉపయోగపడుతుందని; శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారిని రాణి, కోచ్ షకీల్ హైమద్, ఉపాధ్యాయులు; పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

భీంగల్ : కరాటే ఆత్మరక్షణకు దోహదపడుతందని మండల విద్యాధికారి స్వామి తెలిపారు. మంగళవారం పట్టణకేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో రాణి లక్ష్మిబాయి ఆత్మరక్షణ కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కరాటే మాస్టర్ విద్యార్థులకు కరాటేపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యంఈఓ మాట్లాడుతూ.. నేటి సమాజంలో మహిళలపై పెరుగుతున్న దాడుల నుండి ఆత్మరక్షణ పొందేందుకు కరాటే ఎంతో దోహదపడుతుందన్నారు. కనుక ప్రతి ఒక్కరు తనను తాను రక్షించుకునేందుకు ఆత్మరక్షణకు కరాటే నేర్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయుడు రఘువాస్, పిడి గోపిరెడ్డి, ఉపాద్యాయులు లింబాద్రి, శివకుమార్, రాములు, రవి, గంగదాస్ తదితరులు పాల్గొన్నారు.



నవీపేట్: కరాటే శిక్షణలో విద్యార్థులు

మోడల్ స్కూల్ హాస్టల్ సిబ్బందికి

- కనీస వేతనాలు అమలు చేయండి :ఐఎఫ్‌టీయూ



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

మోడల్ స్కూల్ హాస్టల్స్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రోగ్రెసివ్ మోడల్ స్కూల్ హాస్టల్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఐఎఫ్‌టీయూ)ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం మంగళవారం ధర్నా నిర్వహించి ఏవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ మోడల్ స్కూల్స్ హాస్టల్స్‌లో పనిచేస్తున్న నాన్ టీచింగ్, వర్కర్లకు నిర్దిష్ట పనివేళలు, డ్యూటీ చార్టు, కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ లాంటి సౌకర్యాలు అమలు కావడం లేదన్నారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల జీవో నెం.60 కూడా అమలు కావడం లేదన్నారు. వార్డెన్ పోస్ట్ అర్హతలు ఉన్న కేర్ టేకర్లు విధులు నిర్వహిస్తుండగా, వారికి కాకుండా కేజీబీవీ ఎస్ఓలకు పర్యవేక్షణ బాధ్యతలు ఇవ్వడం కొత్త సమస్యలకు దారితీసిందన్నారు. పెండింగ్ వేతనాలను తక్షణమే విడుదల చేయాలన్నారు. స్కావెంజర్ పోస్టులను మంజూరు చేయాలన్నారు. హాస్టల్ నిర్వహణ బాధ్యతలను కేజీబీవీ ఎస్ఓల నుండి రిలీవ్ చేసి, మోడల్ స్కూల్ కేర్ టేకర్లకు అప్పగించాలన్నారు. ఏఎన్ఎంల నైట్ డ్యూటీలను వారానికి రెండు రోజులకు కుదించాలన్నారు. హాస్టల్స్ సిబ్బందికి వీక్లీ ఆఫ్ అమలు చేయాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, మెడికల్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ హాస్టల్స్ సిబ్బంది ప్రశాంతి, సుజాత, స్వరూప, సుచేంద్ర, సునంద, శైలజ, శిరీష, పద్మ శాంతి, శారద, హారిక, సుకన్య, గంగామణి, కమల, లత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినీలకు సైకిళ్ల పంపిణీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫీస్ లో జిల్లా న్యాయ సేవాధికారికా సంస్థ కార్యదర్శి పద్మావతి చేతులమీదుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు సైకిళ్లను మంగళవారం పంపిణీ చేశారు. బర్కత్‌పురలోని రోటరీ కార్యాలయంలో లింగసముద్రం గ్రామం నుండి యానంపల్లికి నడుచుకుంటూ వెళ్తున్న ముగ్గురు ఆడపిల్లలకు సైకిళ్లను పంపిణీ చేసినట్టు క్లబ్ అధ్యక్షులు సతీష్ షాహ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆడపిల్లకు చదువుపై మక్కువ ఏర్పడేటట్లు చేసినట్లయితే రేపు దేశానికి తానేనని, అన్నారు. బాగా చదువుకొని జీవితంలో స్థిరపడాలని సూచించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ విశాల్ ఆకుల మాట్లాడుతూ.. చదువుపై ఆసక్తి కనబరిచేలా సైకిల్లను పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ సభ్యులు ఇందూరి శ్రీనివాస్, గురుప్రీత్ సింగ్, జ్ఞాన ప్రకాష్, రాజ్కుమార్ సుబేదార్, వి. శ్రీనివాసరావు, దర్శన్ సింగ్ సోకి, రోటరీ కమ్యూనిటీ కార్ప్స్ సభ్యులు వంశీ నరేష్ వంశీ, లింగసముద్రం గ్రామ సభ్యులు సదానంద్, తదితరులు పాల్గొన్నారు.

మైనర్ బాలురే లక్ష్యంగా గంజాయి సరఫరా

పట్టుబడ్డ ఇద్దరు



పట్టుబడ్డ గంజాయిని చూపుతున్న సీఐ

నవతెలంగాణ-ఏర్గట్ల

ఏర్గట్ల మండల కేంద్రం శివారులో ఉప్లూర్ రోడ్డు వైపు వెళ్ళే దారిలో శివాలయం దగ్గర గంజాయి అమ్ముతున్న యువకుడు, మైనర్‌ను మంగళవారం పట్టుకొని అదుపులోకి తీసుకున్నట్లు భీంగల్ సీఐ వెంకటేశ్వర్లు, ఏర్గట్ల ఎస్సై రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఇద్దరు యువకులు గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం అందుకుని సిబ్బందితో వెళ్ళగా పారిపోయేందుకు ప్రయత్నించగా అనుమానం వచ్చి వారి చేతిల్లో గల బ్యాగులు తనిఖీ చేశారు. అందులో నుండి 400 గ్రాములు 7 వేలు విలువ చేసే ఎండు గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు. ఇద్దరు యువకుల్లో ఒకరు గొర్రె శ్రవణ్, మరో యువకుడు మైనర్ బాలుడని చెప్పారు. ఇద్దరు యువకులది మెట్ పల్లి మండలం రంగారావు పేట్ గ్రామ మని తెలిపారు. జల్సాలకు అలవాటు పడి గంజాయిని మెట్ పల్లి మండలం మెట్ల చిట్టాపూర్ గ్రామం నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి వినియోగదారులకు ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు ఒప్పుకున్నారన్నారు. వారిని అరెస్టు చేసి రిమాండ్ కోసం కోర్టుకు పంపుతున్నామని తెలిపారు. మండలంలో ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లు పోలీస్ లకు తెలిపితే పట్టించిన వారికి రివార్డులు అందిస్తామన్నారు. ఇందులో కానిస్టేబుళ్లు శద్రాక్, విజయ్ కుమార్, రాజశేఖర్, గంగాధర్, సురేష్, హోమ్ గార్డ్ జగదీష్ పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించే బాధ్యత ప్రభుత్వాలదే

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించే బాధ్యత ప్రభుత్వాలదేనని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రామకృష్ణ, అఖిల భారత ప్రగతి శీల రైతు సంగం రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.దేవరాం లు డిమాండ్ చేశారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మాట్లాడుతూ.. సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టాన్నిఅమలు చేయాలని, రాష్ట్రంలో మిగులు భూములన్నీ వ్యవసాయ కార్మికులకు పంచి జీవనోపాధి కల్పించాలని వారు కోరారు. అఖిలభారత ప్రగశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్.సాయ గౌడ్, జి.కిషన్ లు మాట్లాడుతూ 55 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులకు పదివేల రూపాయల జీవన భృతి ఇవ్వాలని, నాణ్యమైన విద్యచ వైద్యం కల్పించాలని, ఐడి గుర్తింపు కార్డులను కార్మిక చట్టాలను వర్తింప చెయ్యాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికుల కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి మొత్తం రూపాయలు భరించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పి.రాజేశ్వర్, గంగామల్లు, వడ్డెన్న, జిల్లా సహాయ కార్యదర్శులు ఎం.సాయా రెడ్డి, బి.అశోక్, పెద్దన్న కిషోర్, అనీష్, రాములు, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ టీ ప్యాకెట్ల అందజేత

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందికి మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్లో గ్రీన్ టీ ప్యాకెట్లను లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చాకు లింగం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి లయన్స్ క్లబ్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. లయన్స్ క్లబ్ సేవలపట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి మల్లయ్య, ఏఎస్సై సురేష్, కోశాధికారి నవీన్, సభ్యులు చిల్క దినేష్, విక్రమ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



గ్రీన్‌టీ ప్యాకెట్లు అందజేస్తున్న దృశ్యం

నేడు కంటి వెలుగు కార్యక్రమం

నవతెలంగాణ-ఆర్మూర్

కంటి వెలుగు కార్యక్రమం పట్టణంలోని 5వ వార్డు లోని కోటర్మూర్ గ్రామాభివద్ధి కమిటీ భవనంలో, రెండవ వార్డులోని గంగపుత్ర సంఘం రిజిస్ట్రేషన్ ఆఫీస్ పక్కన, 36వ వార్డులోని గోల్ బంగ్లా చౌరస్తాలో నిర్వహించనున్నట్టు మంగళవారం వైద్య అధికారులు తెలిపారు. ఆయా వార్డుల ప్రజలు 18 సంవత్సరాలు నిండిన వారు కంటి సమస్యలు ఏవైనా ఉన్నట్లయితే ఆధార్ కార్డును తీసుకొని సమీప క్యాంపులలో కంటి పరీక్షలు చేసుకోవాలని అన్నారు.

ఘనంగా బాలికల దినోత్సవం

నవతెలంగాణ-ముప్కాల్

బాల్కొండ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం నేషనల్ గర్ల్ చైల్డ్ డే సెలబ్రేషన్స్ నిర్వహించినట్టు పాఠశాల ఎస్వో గరిగె భవాని తెలిపారు. విద్యార్థినిలు ఉపన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా బాలికల ప్రాముఖ్యతను వివరించారు. బాలికల చదువు, మొదలగు అంశాలపై అవగాహనను కల్పించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నేను వేముల వినోద్ కుమార్, తండ్రి:వేముల నర్సింలు, ఇంటి నెం:5-1/33, గ్రామం: పోచంపాడ్, మండలం : బాల్కొండ(మెండోర), జి:నిజామాబాద్ నివాసిని. తేదీ: 23-11-2022 రోజున పోచంపాడ్ గ్రామం నుంచి నా అవసరం నిమిత్తం మోటార్ సైకిల్‌పై నిజామాబాద్ వెళుతున్న క్రమంలో పోచంపాడ్ చౌరస్తా మార్గ మధ్యలో N4820265 నంబరు గల నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ ఎక్కడో పడిపోయినది. కావున ఎవరికైనా దొరికినచో 9666932051 నంబరుకు ఫోన్ చేసి తెలియజేయగలరని కోరుచున్నాము.

IN THE COURT OF THE CHAIRMAN MACT CUM PRINCIPAL DIST JUDGE AT SURYAPET
OP NO: 204 OF 2018

Between:

జవ్వాజి లింగయ్య .....పిటీషనరు

మరియు

1. కదిరె శ్రీను S/o లింగయ్య
2. జక్కువాడ సతీష్ రెడ్డి
3. ది ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెని లిమిటెడ్ .....రెస్పాండెంట్స్

టు,
జక్కువాడ సతీష్‌రెడ్డి S/o రామిరెడ్డి R/o H.No: 14-71/18/4/2A వినాయకనగర్, బాల్కొండ్, నిజామాబాద్ జిల్లా. (ఓనర్ ఆఫ్ DCM No. AP-25-X-6963)

పైన తెలిపిన పిటీషనరు పై గౌరవనీయ కోర్టులో సెక్షను 166 యం.వి.యాక్టు 1988 మరియు రూల్స్ 455. ఆంధ్రప్రదేశ్ యం.వి.యాక్టు రూల్స్ 1989 ప్రకారం ప్రమాద నష్టపరిహారం గురించి కేసు వేయడమైనది.

పై కేసులో మీలోని 2వ వారికి కోర్టు ద్వారా, పోస్టుద్వారా పంపిన నోటీసు ముట్టక తిరిగి వచ్చినది. పైకేసు మీ హాజరు నిమిత్తం ది. **30-01-2023**న కలదు. కావున మీరు ఆరోజున పై కోర్టుయందు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని ఉదయం 10:30 గం॥లకు హాజరు కాగలరు. లేనిచో పై కేసు మీ పరోక్షంలో తీర్పు చెప్పబడును.

//కోర్టు వారి అనుమతితో//

ఇట్లు
గోంద్రాల అశోక్ M.A.,LL.B
అడ్వకేట్, సూర్యాపేట
Cell: 9490569341

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR : NIZAMABAD
ARB No. 207 of 2022

Between:
Kapil Chits (Kakatiya) Pvt. Ltd., Bodhan Branch. ...Disputant

And

Guguloth Amber Singh & Others ...Opponents

TO,
1. Guguloth Amber Singh, S/o. Roop Singh, Age: 36yrs, Occ; Pvt Employee, R/o. H. No: 4-58, Vill: Ankole Thanda, Mdl:Nasrullabad,Dist: Kamareddy.
4. Rachakonda Nagarani, W/o. Kashinath, Age: 46yrs., Occ: Business,R/o. H. No: 2-68, Vill: Mirzapoor, Mdl: Birkur, Dist: Kamareddy.
5. Vemuri Prasanna Rani, W/o. Yalamanchi Laxamn Rao, Age: 46yrs.,Occ: House Wife, R/o. H. No: 2-38, Vill: Ankole Camp, Mdl: Nasrullabad, Dist: Kamareddy.

...Opponent No. 1, 4 & 5

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 15-02-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte.

// BY ORDER OF THIS OFFICE //

Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR : NIZAMABAD
ARB No. 159 of 2022

Between:
Kapil Chits (Hyderabad) Pvt. Ltd., Kamareddy Branch. ...Disputant

And

Chinthala Naveen Kumar & Others ...Opponents

TO,
2. Yelle Naveen Kumar, S/o. Venkati, Age: 31years., Occ: Watchmen, O/o. Z.P.H.S (B), Chinnamallreddy, Kamareddy, R/o. H. No: 7-147/2, Vill: & Town : Chinnamallareddy, Mdl & Dist: Kamareddy.
4. Kurri Srilatha, D/o. Narsaiah, Age: 43years, Occ: Jr. Asst, O/o. Z.P.H.S Vill: Kalwaral, Mdl: Sadashivanagar, Dist: Kamareddy, R/o. H. No: 5-7-119, Sri Ram Nagar Colony, Dist: Kamareddy.
6. Yelle Laxmi, W/o. Venkati, Age: 59years., Occ: Agriculture Land, R/o. H. No: 7-147/2, Vill: Chinnamallareddy, Mdl: & Dist: Kamareddy.

...Opponent No. 2, 4 & 6

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 22-02-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte.

// BY ORDER OF THIS OFFICE //

Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR : NIZAMABAD
ARB No. 233 of 2022

Between:
Kapil Chits (Kakatiya) Pvt. Ltd., Nizamabad-3 Branch ...Disputant

And

Naresh Parali & Others ...Opponents

TO,
2. Dandu Gangadhar, S/o. Gangaram, Age: 48yrs., Occ: S.G.T O/o. (FAC) Gaz. Head Master, Z.P.H.S (G), Mdl: Morthad, Dist: Nizamabad, R/o. H. No: 14-60/B, Ambedkar Colony, Mdl: Morthad, Dist: Nizamabad.
3. Bakkuri Pragathi Kumar, S/o. Gangaram, Age: 37yrs, Occ: S.G.T O/o. Z.P.H.S Vill: Donkal, Mdl: Morthad, Dist: Nizamabad, R/o. H. No: 3-6/8, Post: Shetpally, Mdl: Morthad, Dist: Nizamabad.
4. Kudurupaka Naresh, S/o. Gangaram, Age: 47yrs., Occ: S.A(Maths), O/o. Z.P.H.S Vill: Ramannapet, Mdl: Vailpoor, Dist: Nizamabad, R/o. H. No: 5-95, Bank Road, Mdl: Morthad, Dist: Nizamabad.

...Opponent No. 2 to 4

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 22-02-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //

Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE CHIT ARBITRATOR/DEPUTY REGISTRAR OF CHITS, AT:: KARIMNAGAR
A.R.B. NO. 396 OF 2022

Between
SHRIRAM CHITS PVT LTD, Branch Metpally. ...Disputant

AND

G.Lavanya & OTHERS ...Opponents

TO
1. **Gajanaboina Lavanya, S/o.Gajaboina Gangadhar,** Age: 33 Yrs, Occ: Tailoring & Embroidary, R/o H.No.1-118/1, Ameernagar, Mdl.Kammarpally, Dist. Nizamabad.
3. **Mekala Rajeshwar, S/o Sayanna,** Age: 46 years, Occ: Conductor, Emp. No.334092, O/o TSRTC, Armoor Depot, Dist. Nizamabad, R/o H.No.2-52, Vil Choutpally, Mdl Kammarpally, Dist. Nizamabad.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is **posted on 15 FEB 2023** for your appearance. On that day you have you appear in person **at 11:00 AM.** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex- parte

Sd/-
CHIT ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
KARIMNAGAR

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR : NIZAMABAD
ARB No. 214 of 2022

Between:
Kapil Chits (Kakatiya) Pvt. Ltd., Nizamabad-3 Branch. ...Disputant

And

Mujeeb Md & Others ...Opponents

TO,
3. Mohammed Qudeer, S/o. Jaffar, Age: 38yrs, Occ: Head Constable-241, O/o. Intelligence Department at Hyderabad, R/o. H. No: 2-24, Vill: Advi Venkatapur, Mdl: Venkatapur, Dist: Mahabubnagar-550900.
4. Jannu Suman Kumar, S/o. Devadas, Age: 38yrs, Occ: Head Constable-1726, O/o. Intelligence Department at Hyderabad, R/o. H.No: 11-6-5/8, Bandline quarters, Near DGP Office, Lakdikapool, Hyderabad-500004.
5. Mootala Srinivas, S/o. Sailu, Age: 41yrs, Occ: Police Constable-1918, O/o. Intelligence Department at Hyderabad, R/o. H. No: 5-11-563, R.T.C. Colony, Near Hanuman Temple, Nizamabad-503003.
6. Mohammad Meharajuddin, S/o. Mazaroddin, Age: 33yrs, Occ: Police Constable-3784, O/o. Intelligence Department at Hyderabad, R/o. H. No: 1-90/1, Vill: Muppanapalle, Mdl: Etur Nagaram, Dist: Warangal-506165.

...Opponent No. 3 to 6

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 15-02-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above, other wise the case will be decided exparte.

// BY ORDER OF THIS OFFICE //

Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

TO WHOMSOEVER IT MAY CONCERN

IN THE COURT OF THE HON'BLE M.A.C.T. COURT OF SPL, SESSIONS JUDGE FOR FAST TRACKING THE CASES RELATING TO ATTORICITIES AGAINST WOMEN CUM-IV-ADDL. DISTRICT & SESSIONS JUDGE AT NIZAMABAD.
O.P. No.391/2020

Between:-
Dasari Narender. .. Petitioner.
Salman Khan & another..
And
Respondents.

The petitioner has filed an application for grant of compensation on account of injuries sustained by him in a motor vehicle accident. If anybody has any objection may appear before the above said Court on 06/02/2023 at 10.30 a.m., failing which the matter will be decided on the available.

//BY ORDER OF THE COURT//

Sd/-
M.Rajendar Reddy,
Advocate, Nizamabad.

PUBLIC NOTICE

This is to inform the general public, Banks and all financial institutions, that my client Smt. Sri Asolla Rajender S/o Asolla Shanker, aged about (53) years, Occ: Business, R/o H. NO: 11-1-1297,Kanteshwar, Nizamabad, While they were travelling from his business place at Vinayaknagar to his residence, and he lost the Original document "Registered Sale Deed Doc. No. 5424/2016, Dated: 15-09-2016, pertains to the schedule property "The Open Plot Nos. (2 & 3) (two Plots), being part of Survey Nos. 307/A & 306/EE, as per G.P.L.P. No. 7/2016, admeasuring total area: 709.50 Sq. Yards or 593.21 Sq. Meters, Situated at NADIPALLY VILLAGE SHIVAR, Mandal Dichpally, District Nizamabad, within the Grampanchayath limits of Nadipally Village, Registration Sub-District Nizamabad Rural and Registration District Nizamabad", who purchased the above schedule properties from his Vendor Smt. Kurapati Aruna W/o K. Gangadhar.

They have reported about missing of the above said original documents to the concerned Police, and the **Police Station - IV, Vinayak Nagar, Nizamabad** after taking reasonable efforts for tracing got issued Non traceable Certificate No.15201701231317023208, Dated: 21-01-2023.

Hence the General Public hereby informed that, whoever, having any claim or right over the said properties or the custody of the above document(s), or if anyone found the document(s), the same may be informed to the undersigned within (07) days from the date of publication of this notice.

Date: 23-01-2023.
Nizamabad.

R. Sri Rama Goud,
Advocate,
3-3-198, Maisamma Street,
Kotagalli, Nizamabad.
Cell No. 9848850088.

మహిళల భద్రతకోసం చర్యలు తీసుకోవాలి

- పోక్సో యాక్ట్ ప్రకారం 60 రోజుల్లో
- పరిశోధన పూర్తిచేయాలి
- సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

మహిళల భద్రతకోసం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, వారికి భద్రత విషయంలోఎల్లప్పుడు సహాకారాం అందించాలని, పోక్సో యాక్ట్ ప్రకారం 60 రోజులలో పరిశోధన పూర్తిచేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కె ఆర్ నాగరాజు సిబ్బందికి సూచించారు. మంగళవారం పోలీస్ కార్యాలయంలోని మిని కాన్ఫెరెన్స్ హాల్లో నిజామాబాద్ కమీషనరేటు పరిధిలోని ఏసీపీలు, సీఐలు, ఎస్‌హెచ్‌ఓలు, ఎస్ఐలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా స ఈపీ నాగరాజు మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ల వారిగా పెండింగ్ లో ఉన్న కేసులను క్షుణ్ణంగా సమీక్షించి త్వరితగతిన దర్యాప్తు ముగించడానికి సూచనలు ఇచ్చారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను త్వరగా పూర్తి చేయాలని, కోర్టులలో ఉన్న కేసుల త్వరితగతిన పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఇప్పటి వరకుజరిగిన నేరాలలో త్వరితగతిన పరిశోధన" పూర్తిచేసి పెండింగ్ నేరాల శాతం తగ్గించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలి, ఆర్ అండ్ బి మరియు జాతీయ రహాదారి 44 అధికారులతో కలిసి ఆటోలలో, జీపులలో సామర్థ్యానికి మించి ప్యాసింజర్లను ఎక్కకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చట్టవ్యతిరేక కార్యకార్యాకలాపాలపై ప్రత్యేకమైన "నిఘా " ఏర్పాటు చేసి లాడ్జీలలో ఎప్పటికప్పుడు ముమ్మరంగా తనిఖీలు చేయాలన్నారు. గంజాయిని పూర్తిగా అరికట్టుటకు చర్యలు తీసుకోవాలని, పెట్రోలింగ్ ముమ్మరం చేసి రాత్రి సమయాల్లో వాహనాల తనిఖీ చేసి దొంగ తనాల నివారణకు కృషి చేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ వి. అరవింద్ బాబు, నిజామాబాద్. ఆర్మూర్ , బోధన్, స్పెషల్ బ్రాంచ్, సి.సి.ఎస్ ఎ.సి.పిలు ఎ. వెంకటేశ్వర్, ప్రభాకర్ రావ్, కిరణ్ కుమార్ , జి. మధుసుధన్ రావు, రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్స్ శ్రీశైలం, సిసిఆర్‌బి ఎస్ఐ చాందయ్య, సీఐలు, ఎస్.ఐలు ఐటికోర్ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా మార్కండేయ జయంతి

- భక్తులకు అన్నదానం

నవతెలంగాణ-విలేకరుల బృందం

మార్కండేయ జయంతి ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శోభాయాత్రలు చేపట్టారు.

బిచ్కుంద : మండలంలోని ఆయా గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో మార్కండేయ మందిరంలో ఉదయం పూజలు నిర్వహించి మార్కండేయని చిత్రపటంతో భజనలు చేస్తూ ఊరేగింపుగా శోభాయాత్రతో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంపీపీ అశోక్ పటేల్, జడ్పీటీసీ భారతిరాజు, ఎంపీటీసీ చంద్రకళరాజు చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు మెమొంటోలు అందజేశారు. అనంతరం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మైపతి హనుమాన్లు, డాక్టర్ రాజు, చందు, శివకాంత్, శ్రీకాంత్, నాగభూషణం, బాలకిషన్, పద్మశాలి సంఘం సభ్యులు ఉన్నారు.

మద్నూర్ : మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ మార్కడేయ జయంతి నిర్వహించారు. రెండు రోజుల పాటు కంటలి మహరాజ్, బహురావు పటేల్ ఆధ్వర్యంలో భజన కీర్తనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేష్, ఎంపీటీసీ సంగీత కుశాల్, ఉప సర్పంచ్ విఠల్, పశు వైద్య శాఖ డాక్టర్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బండి వారు విజయ్ కుమార్, పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు ఉస్కల్ శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు రచ్చ కుశాల్, అందే సందీప్, ఊప అధ్యక్షులు శ్రీనివాస్, గంగరజం జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ రమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు రచ్చ పెంతేష్, సంఘ నాయకులు పాల్గొన్నారు.

గాంధారి : మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి మహెూత్సవాలు ఘనంగా నిర్వహించారు. సద్గురు గుడిమెట్ స్వామీజీ ప్రవచనాలు భజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యంరావు, పీఏసీఎస్ చైర్మెన్ సాయికుమార్, సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, ఉప సర్పంచ్ కొమ్ముల రమేష్, కాలభైరవస్వామి మాజీ అధ్యక్షులు బెజగం సంతోష్, పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.



నిజామాబాద్‌సిటీ : నగరంలోని కోటగల్లిలో



కమ్మర్‌పల్లిలో..



తాడ్వాయిలో..

ఎడపల్లి : మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సంఘం పెద్దలు మార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

రెంజల్ : మండలంలోని నీలా గ్రామంలో మార్కండేయ జయంతి ఉత్సవాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. అనంతరం బోధన్ అసెంబ్లీ కన్వీనర్, మండల ఉపాధ్యక్షులు క్యాతం యోగేష్‌ను పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నీల ఉపసర్పంచ్ మార నాగభూషణం, వెంకట్, లక్ష్మణ్, భూమానంద్, ఎస్సీ మోర్చా రవి తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ : మండల కేంద్రంలోని మార్కండేయ మందిరంలో మార్కండేయ జయంతిని నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివపార్వతుల కల్యాణం నిర్వహించి, యజ్ఞం పూర్ణాహుతి ప్రతేక పూజలు జరిపి భక్తులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, ఎంపీపీ శారద, సర్పంచ్ అంజలి, ఉప సర్పంచ్ శ్రీకాంత్, టీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గంద్ర మధుసూదన్‌రావు, ప్రధాన కార్యదర్శి బొమ్మెర శ్రీనివాస్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఐరన్ నరసయ్య, ఉపాధ్యక్షులు అందే గణేష్, సహదేవ్, నాగభూషణం, ప్రధాన కార్యదర్శి మేక నాగరాజు ప్రతినిధులు దీకొండ శంకర్, బత్తిని సిద్ధరాములు తదితరులు పాల్గొన్నారు.

బోధన్ : మార్కండేయ జయంతిని పురస్కరించుకొని బోధన్ పట్టణంలో మార్కండేయ ప్రతిమకు ఆలయ పూజారులచే అభిషేకం, ఊయల కార్యక్రమం, ప్రత్యేక హారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి ఆలయ కమిటీ అధ్యక్షుడు బేతి గంగారం, కోశాధికారి బిళ్ళ శంకర్, కార్యదర్శి సత్యానంద్, కార్యవర్గ సభ్యుడు బేతి రాజు, రాకాసిపేట గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నవీపేట్:మార్కండేయ జయంతి సందర్భంగా స్థానిక మార్కండేయ ఆలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అభిషేకం యజ్ఞంతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పద్మశాలి సంఘం జెండాను ఆవిష్కరించి భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఆడెపు గంగాధర్, ప్రధాన కార్యదర్శి నవీన్ రాజ్, కోశాధికారి గంగా కిషన్, ప్రతినిధులు లోకం నర్సయ్య, గంజి గణేష్, శివరాం తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల: మండలంలోని ఏర్గట్ల, తాళ్ళరాంపూర్, గుమ్మిర్యాల్ గ్రామాల్లో పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో మార్కండేయ జయంతిని జరిపారు. అనంతరం శోభాయాత్ర నిర్వహించి అన్నదానం చేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పూర్ణానందం,ఎంపీటీసీ జక్కని మధు సూధన్, మురళి రాంపెల్లి, చిలుక తుకారం, మారుతి తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి:మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి ఉత్సవాలు నిర్వహించినట్లు పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు శేఖర్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ భూమిక రుద్ర రాజేశ్వర్ జక్కం సాయిలు, పంచాక్షరి, కిషన్, శ్రీకాంత్, గంగాధర్, శ్రీమాన్, రాజేందర్, జనార్ధన్, సతీష్, కపిల్, పద్మశాలీ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్:మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం (మూడో పంథ) ఆధ్వర్యంలో మార్కండేయ జయంతిని భక్తుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించినట్టు సంఘం అధ్యక్షులు పెండెం జ్ఞానేశ్వర్ తెలిపారు. మండల కేంద్రంలో హనుమాన్ మందిరం నుండి శ్రీ మార్కండేయ స్వామి శోభాయాత్రను చేపట్టారు. అనంతరం సంఘ భవనంలో యజ్ఞం, పూజలు నిర్వహించారు. సంఘం రెండో పంథాకు చెందిన దాసరి నరేష్ అన్నదానం కార్యక్రమానికి సహకరించారని, సంఘ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో బాల్కొండ ఉమ్మడి మాజీ జడ్పీటీసీ సభ్యులు జోగు సంగీత నర్సయ్య, ఉప సర్పంచ్ బ్రహ్మదండి సువర్ణ లింగం, మూడు పంథాల సంఘ అధ్యక్షులు పెండెం జ్ఞానేశ్వర్, చిల్క గోపాల్, చిల్క సుదర్శన్, ఉపాధ్యక్షులు రఘువీర్, పేంటు భూమేష్, కమలాకర్, వెంకట రమణ, దినేష్, కృష్ణ హరి, జోగు నరేందర్, చిలువేరి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు..

కమ్మర్‌పల్లి:మండలంలోని పద్మశాలి కుల బాంధవులు సంఘ భవనాల్లో మార్కండేయ స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని ఉప్లూర్ ఓం శ్రీ మొదటి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో యజ్ఞం నిర్వహించారు. అనంతరం అన్నదాన సత్రం నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘ కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

28న జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నెహ్రూ యువ కేంద్ర ప్రతీ యేటా నిర్వహించే జాతీయ స్థాయియూత్ పార్లమెంట్ (ఉపన్యాస పోటీ) కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ కార్యక్రమం ఈనెల 28న ఆన్‌లైన్ ద్వారా నిర్వహించనున్నట్లు నెహ్రూ యువ కేంద్రం నిజామాబాద్ జిల్లా యువజన అధికారిని శైలిబెల్లాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం 11 జిల్లాలకు ఒకేసారి నిర్వహిస్తారని, ఈ సంవత్సరం నెహ్రూ యువ కేంద్ర నిజామాబాద్ ఈ పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. రిజిస్ట్రేషన్‌కు ఆన్ లైన్ లింక్ ద్వారా కానీ లేదా నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో కానీ సంప్రదించవచ్చని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ కింద లింక్ లో https://forms.gle/Ys68fF8iRntnjHBr ఈనెల 26 వరకు పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఆఫీస్ సమయాల్లో వాట్సాప్ నెం. 9100435410 కు సంప్రదించాలని పేర్కొన్నారు.

మోడల్ స్కూల్ రోడ్డు బాగు చేయించండి

టీఎస్ఆర్టీసీ చైర్మన్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ వినతి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలకేంద్రంలోని మాడల్ స్కూల్ రోడ్డు బాగు చేయించాలని టీఎస్ఆర్టిసి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌కు పద్మశాలి సంఘం యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు కన్నెపల్లి ప్రసాద్ వినతిపత్రం సమర్పించారు. త్వరగా రోడ్డు పనులు చేయిస్తానని హామీనిచ్చారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పద్మశాలి యువజన సంఘ ఉపాధ్యక్షుడు కన్నెపల్లి ప్రసాద్, చక్రపాణి, సర్పంచ్ చంద్రకళ బాలకిషన్, ఎంపీటీసీలు గడ్డం గంగారెడ్డి, తలారి మరియా సతీష్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నట్ట భోజన్న, పీఏసీఎస్ చైర్మన్ ఆర్మూర్ గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఆర్టీసీ చైర్మన్



నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి తాండ గ్రామంలో ప్రాథమిక పాఠశాల అవరణంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని టిఎస్ ఆర్టిసి చైర్మన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ లాంఛనంగా ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే కంటి పరీక్షలు చేయించుకుని ఉచితంగా కళ్ళ అద్దాలు పంపిణీ చేశారు చంద్రయాన్ పల్లి గ్రామంలో సీసీ కెమెరాలను, గన్నారం గ్రామంలో హెల్త్‌సబ్ సెంటర్‌ను, ఇందల్‌వాయి టోల్ ప్లాజా వద్ద ఎంఆర్‌సి సెంటర్‌ను ప్రారంభించారు. ఇందల్‌వాయి మండల కేంద్రంలోని తిర్మన్‌పల్లి గ్రామపంచాయతీ అదనపు భవనాన్ని, శ్రీ వెంకటేశ్వర దేవాలయం వద్ద కమిటీ హాల్, బీరప్ప సంఘం కమ్యూనిటీ హాల్, కుమ్మరి సంఘం కమ్యూనిటీ హాల్ లను ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. మండలంలోని రాంపూర్ డి సహకార సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన దుకాణాల సముదాయముల ప్రారంభించారు. అనంతరం గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ లో కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ 44 చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్, ఐడిసిఎంఎస్ చైర్మన్ సాంబరి మోహన్, జెడ్‌పిటిసిలు బాజిరెడ్డి జగన్ మోహన్,గడ్డం సుమన రవిరెడ్డి,వైస్ ఎంపీపీ బుసని అంజయ్య, రాంపూర్,ఇందల్ వాయి సొసైటి చైర్మన్లు తరచంద్ నాయక్,చింతల పల్లి గోవర్ధన్ రెడ్డి, సర్పంచులు లోలం సత్యనారాయణ, చందర్ నాయక్, లలిత గంగాదాస్, నరేష్, ఎంపీటీసీలు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ డీలర్లకు అవగాహన

నవతెలంగాణ-వేల్పూర్ (ఆర్మూర్)

మండల కేంద్రంలోని రైతు వేదికలో భీమ్‌గల్ డివిజన్ పరిధిలోని బాల్కొండ నియోజకవర్గంలోని ఫెర్టిలైజర్ డీలర్లకు ఓఎల్ఎంఎస్ విధానంపై మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. భీమ్‌గల్ డివిజన్ ఏడిఏ కె.మల్లయ్య మాట్లాడుతూ.. డీలర్లు నూతన సాఫ్ట్‌వేర్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎరువుల ఈపాస్ విధానం ద్వారా మాత్రమే విక్రయించాలన్నారు. నూతనంగా ఫర్టిలైజర్ లైసెన్స్ పొందాలంటే ప్రతి దరఖాస్తుదారుడు విధిగా బిఎస్సి అగ్రికల్చర్, డిప్లమా అగ్రికల్చర్, మేనేజ్ ట్రైనింగ్ కోర్స్, కెవికె ట్రైనింగ్ కోర్స్ సర్టిఫికెట్ కలిగి ఉంటేనే పొందుతారని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు మహేందర్, లావణ్య, సాయికృష్ణ, రాజకుమార్, మాలిక్, ఏఈఓలు, డీలర్లు పాల్గొన్నారు.